IYYALATELANGANA

# ఇయ్యాల తెలంగాణ

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ | మంగళవారం 08-07-2025 | సంపుటి :10 | సంచిక :33 | పేజీలు 8 | వెల. రూ॥ 4 /-


## తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ప్రకృతిని మనం కాపాడితేనే.. ప్రకృతి మనల్ని కాపాడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'వనమే మనం? మనమే వనం' అని పెద్దలు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో ఓ మొక్కను నాటాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం- 2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవాన్ని సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి. పీసీసీఎఫ్ డా. సువర్ణ, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం అటవీ శాఖ ఊఓఆం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.మహిళలను ప్రోత్సహిస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని గుర్తుచేశారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదని.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని వెల్లడించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను చూసి మిస్‌వరల్డ్ పోటీదారులు అభినందించారని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి బస్సులకు మహిళలు యజమానులు అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. హై టెక్ సిటీ పక్కన మహిళా శక్తి భవన్ నిర్మించామని గుర్తుచేశారు. ఐకేపీ సెంటర్ల ద్వారానే వడ్లు కొనుగోలు జరుగుతోందని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆడబిడ్డలను పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల వరకు మంత్రివర్గంలో మహిళలు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తెచ్చిందే కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. త్వరలోనే చట్టసభల్లో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ రాబోతుందని ప్రకటించారు. 51 అసెంబ్లీ స్థానాలు మహిళలకు రిజర్వ్ కానున్నాయని చెప్పుకొచ్చారు. 51కి మరో పది కలిపి మహిళలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ (సోమవారం) ఢిల్లీలో పర్యటించనున్నారు. మధ్యాహ్నానికి ఢిల్లీకి సీఎం చేరుకోనున్నారు. రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి ఢిల్లీలోనే ఉండనున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలవనున్నారు. మధ్యాహ్నం 2.30కి కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. తెలంగాణ రాష్టానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై సీఎం చర్చించనున్నారు. కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి మాట్లాడనున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.రాష్ట్రానికి యూరియా కోటా పెంచాలని కోరనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అలాగే బనకచర్ల అంశంపై మరోసారి కేంద్రమంత్రిని కలిసి చర్చించనున్నారు. ఇప్పటికే బనకచర్ల అనుమతులని పర్యావరణ కమిటీ నిరాకరించింది. మరోసారి బనకచర్ల ప్రాజెక్ట్‌ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న నిధులపై కేంద్రమంత్రులను కలవనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో నిధుల ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. 42 శాతం రిజర్వేషన్ ఆమోదంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సీఎం చర్చించనున్నారు. విభజన సమస్యల పరిష్కారానికి ఢిల్లీ పెద్దలతో భేటీ కానున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

## జన మహోత్సవంగా..వన మహోత్సవం



హైదరాబాద్,జూలై7:జనమహోత్సవంగా? వనమహోత్సవం చేపట్టాలనీ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.ప్రకృతిని సంరక్షిస్తేనే అందరికీ అర్థవంతమైన జీవితంరాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపురాజేంద్రనగర్ అగ్రి వర్సిటీలో రుద్రాక్ష మొక్క నాటి వనమహోత్సవం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి జనమహోత్సవంలా వనమహోత్సవం చేపట్టాలని, ఈ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని ×రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. రుద్రాక్ష మొక్క నాటి కార్యక్రమాన్ని అధికారికంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా మహత్తోరమైన ఈ వనమహోత్సవం ప్రోగ్రాంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మొక్కలు నాటడం, చెట్లను పెంచడం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలోనే ఉందని ఆమె గుర్తు చేశారు. అందుకే, మన పెద్దలు వృక్షో రక్షతి రక్షితః అని చెప్పేవారన్నారు. మొక్కలు నాటి, చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. మొక్కల పెంపకం, వాటి పరిరక్షణ ఆవశ్యకత అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ప్రజల్లో మరింత చైతన్యం రావాలని సంకల్పంతో వనమహోత్సవం కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని చెప్పారు.పర్యావరణ పరిరక్షణ, జీవజాలం మనుగడకు చెట్లు, మొక్కలే కీలక ఆధారం అన్నారు మంత్రి కొండా సురేఖ. జీవజాలానికి, వనాలకు విడదీయరాని అనుబంధం ఎంతో ఉందని చెప్పారు. కొంతమంది మొక్కలను, చెట్లను తమ స్వలాభం కోసం నాశనం చేస్తూ మనిషి ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నారని, ఇది ఎంతమాత్రం సహేతుకం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. పర్యావరణ ప్రాముఖ్యత, పర్యావరణంతో మనిషికి ఉన్న అనుబంధం, పర్యావరణ సంరక్షణకు అనుసరించాల్సిన కార్యాచరణను అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. చెట్లను సంరక్షించుకోకపోతే తలెత్తే విపత్కర పరిస్థితులను ఈ వనమహోత్సవం సందర్భంగా మనమంతా మననం చేసుకోవాలని కోరారు. పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి కారణాలతో చెట్లు నానాటికీ అంతరించి పోతున్నాయన్నది భయంకరమైన సత్యమని గుర్తు చేశారు. భూ విస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ఇప్పటికే చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు.

## కేంద్ర క్రీడాశాఖ మంత్రితో సీఎం రేవంత్ భేటీ..



న్యూఢిల్లీ, జులై 7: ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ, ఖేలో ఇండియాపై చర్చించినట్లు సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు సీఎం.గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళుతున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

## తెలంగాణలోని 81 గ్రామాల ప్రజలకు గుడ్ న్యూస్..

### ఇక నో కరెంటు బిల్లు..!



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతుల ఆదాయం పెంచడంతో పాటు కరెంట్ బిల్లు చెల్లించాల్సిన అవసరం లేకుండా పలు సంస్కరణలు తీసుకొస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో సోలార్ విద్యుత్ అమర్చేందుకు సిద్ధం అవుతోంది. ఈ గ్రామాల్లోని అన్ని ఇళ్లపై, వ్యవసాయ బోర్లకు సోలార్ ప్లేట్లు అమర్చనున్నారు. వీటికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,273 కోట్లు ఖర్చు చేయనుంది. తెలంగాణలోని ఆ 81 గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ గ్రామాల్లో పూర్తిగా సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. తొలి విడతగా 81 గ్రామాలకు రూ. రూ. 1,273 కోట్లు ఖర్చు చేసి పూర్తి సౌర విద్యుత్ గ్రామాలుగా మార్చేందుకు ఈ మేరకు రెడ్కో టెండర్లు పిలిచింది. 81 గ్రామాల్లోని అన్ని ఇళ్లు, వ్యవసాయ బోర్లకు సోలార్ ప్లేట్లు అమర్చనున్నారు. దీంతో ఈ గ్రామాల్లోని ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా సౌర విద్యుత్ ను సమృద్ధిగా వినియోగించుకోవచ్చు మిగిలిన సౌర విద్యుత్ గ్రిడ్ కు సరఫరా అవుతుంది. అలాగే వ్యవసాయ బోర్లకూ సోలార్ ప్లేట్స్ ను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఆ కరెంట్ ను బోరుకు వినియోగించుకోవచ్చు. మిగిలిన సోలార్ కరెంట్ గ్రిడ్ కు సరఫరా అవుతుంది. సోలార్ విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేసినందుకు రైతుకు ఒక యూనిట్ కు రూ. 3.13 చొప్పున డిస్కం సంస్థలు చెల్లిస్తాయి. దీంతో రైతులు పంటల ద్వారానే కాకుండా అదనంగా కూడా సంపాదించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. 81 గ్రామాల్లోని 16,840 వ్యవసాయ బోర్లు, 40,349 ఇళ్లకు సోలార్ ప్లేట్స్ ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్ట్‌కు మొత్తం రూ. 1,273 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా సోలార్ ప్లేట్స్ ఏర్పాటుకు రెడ్కో టెండర్లను ఆహ్వానించింది.

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం : ప్రధాని మోదీ



బ్రెజిల్ జూలై 7,;జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరే కిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవా దులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి .'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినం గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొ న్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు

## రూ. 26 లక్షల వ్యయంతో రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ లో స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన మంత్రులు

కరీంనగర్,జూలై7:కరీంనగర్ లోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరివిద్యార్థులతో స్విమ్మింగ్ ప్రారంభించారు.అనంతరం జిమ్నాస్టిక్ కోర్టును సందర్శించారు.జిమ్నాస్టిక్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు.అనంతరం రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో సింథటిక్ ట్రాక్ వద్ద10 లక్షల రూపాయలతో లైటింగ్ ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారుకార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి,సాట్ ఎండి ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.క్రీడలకు ప్రజా పాలన ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందిగతంలో ఎన్నడూ లేని విధంగా అధిక నిధులు కేటాయిస్తుంది.కరీంనగర్ రీజనల్ స్పోర్ట్ స్కూల్ లో అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తున్నాం.రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో ఈరోజు కొత్తగా స్విమ్మింగ్ పూల్ ప్రారంభించుకున్నాం.స్పోర్ట్స్ స్కూల్ కి మరిన్ని అవసరమున్నాయి.కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు , సైక్లింగ్ వెలోడ్రోమ్ ,హ్యాండ్ బాల్ కోర్టులు, వాలీబాల్ కోర్టులు, ఖబడ్డీ, ఖో-ఖో కోర్టులు ఏర్పాటు చేయాలి, పెవిలియన్ భవనం పునరుద్ధరణ చేయాలని క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి కి విజ్ఞప్తి చేస్తున్న2036 ఒలంపిక్స్ లో భారత దేశం నుండి ప్రాతినిధ్యం వహించేలా ఇప్పటి నుండే మీరు శ్రమించాలి.యాంగ్ ఇండియా స్పోర్ట్స్ స్కూల్ లు కూడా వస్తున్నాయి.ఈ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ నుండి మంచి ప్రావీణ్యం గల క్రీడాకారులకు తయారు చేసుకోవాలిస్పోర్ట్స్ స్కూల్ గౌరవం పెరగాలి..మీ తోడ్పాటు సహాయం అందించాలి.గట్టిగా శ్రమపడి స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ కి మంచి పేరు తీసుకురావాలి..కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ పదవ తరగతి వరకు మాత్రమే ఉంది



IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

# సంపాదకీయం

## బ్యూటీ ఫుల్ బిల్ ఎవరికి లాభం...ఎవరికి నష్టం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతో ఇంట్రెస్ట్ గా తీసుకొచ్చిన వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ తో ఎవరికి లాభం.. ఎవరికి నష్టం అన్న చర్చలు జరుగుతున్నాయి. ఆహా ఓహో అని వైట్ హౌజ్, ట్రంప్, రిపబ్లికన్లు ప్రచారాలు పెంచారు. అదే సమయంలో ధనవంతులకే లాభం చేసి పేద అమెరికన్ల పొట్టకొట్టేలా ఉందని రిపబ్లికన్లు కార్నర్ చేస్తున్నారు940 పేజీల బిల్లు అమెరికాలో పెద్ద చర్చకే దారి తీసింది. ప్రభుత్వ వ్యయాన్ని తీవ్రంగా తగ్గించడం, వలస చట్టాలను అమలు చేయడానికి కావాల్సిన కఠినమైన కొత్త విధానాలకు నిధులు సమకూర్చడం, పలు పన్ను కోతలను శాశ్వతం చేయడం వంటివి ఈ చట్టంలో ఉన్నాయి. అమెరికా రాజకీయాల్లో, ఇటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ఈ బిల్లు అందరి అటెన్షన్ కు కారణమైంది.. 2017లో అమలైన పన్ను కోతలను శాశ్వతం చేయడం ద్వారా, ఈ బిల్లు అమెరికన్లకు సంవత్సరానికి సగటున 2,900 డాలర్లు ఆదా చేస్తుందని ట్యాక్స్ పాలసీ సెంటర్ అంచనా వేసింది. మధ్యతరగతి, అధిక ఆదాయం గల వ్యక్తులు అంటే ఏటా 30 వేల డాలర్ల నుంచి 80 వేల డాలర్లు సంపాదించేవారికి 15% ట్యాక్స్ తగ్గింపును పొందుతారు. ఇది వారి టేక్ హోమ్ పే ని ఏడాదికి 10 వేల డాలర్ల నుంచి 13 వేల డాలర్లకు పెంచనుంది. అధిక ఆదాయం ఉన్న వారు, అలాగే వారసత్వ ఆస్తులు ఉన్నవారు భారీగా ట్యాక్స్ రాయితీలు పొందుతారు. అటు మధ్యతరగతి కుటుంబాలు ట్యాక్స్ రిలీఫ్ ద్వారా రిలీఫ్ పొందుతాయి. ముఖ్యంగా పిల్లలు ఉన్నవారు. ఇక ఏటా 9 లక్షలకు పైగా డాలర్లు సంపాదించే వారికీ బెనిఫిట్స్ ఇచ్చారు ట్రంప్. కార్పొరేట్ కంపెనీలకు లాభం జరగనుంది. ఓవర్‌టైమ్‌పై 12,500 డాలర్లకు నో ట్యాక్స్ కట్. టిప్స్ లేదా ఓవర్‌టైమ్ ద్వారా సంపాదించే ఆదాయంపై 2028 వరకు ట్యాక్స్ రాయితీ ఉంటుంది. దీనివల్ల ఈ వర్గాల వారు సంవత్సరానికి 1,300 నుంచి 2 వేల డాలర్లు ఆదా చేయవచ్చు. టిప్స్‌పై 25 వేల డాలర్లు, ఓవర్‌టైమ్‌పై 12 వేల 500 డాలర్ల దాకా సంపాదించే వారికి ట్యాక్స్ డిడక్షన్ బెనిఫిట్. 65 ఏళ్లు పైబడిన వారికి అదనపు 4,000–6,000 డాలర్ల స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. 88% సీనియర్స్‌కు ట్యాక్స్ రహిత బెనిఫిట్స్ అందిస్తుంది. అటు అమెరికన్ తయారీ కంపెనీలు, అలాగే చిన్న వ్యాపారాలకు 100 శాతం ఎక్స్‌పెన్సింగ్ అలాగే ట్యాక్స్ రాయితీలు ఈ బ్యూటిఫుల్ బిల్లుతో లభిస్తాయి. దీనివల్ల వారు ఎక్కువ ఉద్యోగాలను సృష్టించవచ్చు. వ్యాపార విస్తరణకు మేలు, అలాగే దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. 20 లక్షల రైతు కుటుంబాలకు మేలు. ఎస్టేట్ ట్యాక్స్ ఎక్సెంప్షన్ రెట్టింపు కావడం వల్ల 20 లక్షల రైతు కుటుంబాలు తమ ఆస్తులను వారసత్వంగా ఇవ్వడంలో ట్యాక్స్ భారం నుండి రక్షణ పొందుతారు. దీంతో అమెరికన్ రైతులకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుంది. అమెరికన్ తయారీ కార్లపై ఆటో లోన్ ఇంట్రెస్ట్ డిడక్షన్ ఇచ్చారు. దీంతో అమెరికన్ కార్ల కొనుగోలును ప్రోత్సహిస్తుంది. దేశీయ ఆటోమొబైల్ రంగానికి బూస్ట్ ఇచ్చేలా బిల్లులో ప్రస్తావించారు. అటు సైనిక రంగంలో ఆధునీకరణ, జాతీయ భద్రత, ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉద్యోగ సృష్టి, మౌలిక సదుపాయాల వృద్ధి కోసం బెనిఫిట్స్ కల్పించారు.డ్రగ్ ట్రాఫికింగ్ నిరోధానికి, ఆర్కిటిక్‌లో జాతీయ భద్రత, సముద్ర రవాణా రంగంలో బలోపేతం అయ్యేలా బిల్లులో ప్రోత్సహించారు. ఏవియేషన్ రంగంలో సామర్థ్యం, భద్రత పెంచడానికి చర్యలు తీసుకున్నారు. చారిటబుల్ డొనేషన్స్‌ను ప్రోత్సహించేలా బిల్లు ఉంది. ఇది నాన్–ప్రాఫిట్ సంస్థలకు ఫండింగ్ పెంచబోతోంది. న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు, వృద్ధికి ప్రోత్సాహం కల్పించారు. విద్యార్థుల లోన్లనూ టార్గెట్ చేసిన ట్రంప్. ఇక ఈ బ్యూటిఫుల్ ట్యాక్స్ బిల్లుతో ఎవరికి నష్టమో ఇప్పుడు చూద్దాం. తక్కువ ఆదాయం ఉన్న వారిపై ట్రంప్ గట్టి దెబ్బే కొట్టాడు. సంవత్సరానికి 17 వేల డాలర్ల కంటే తక్కువ సంపాదించే వారికి మెడికేడ్, ఆహార కోతల వల్ల సగటున 1,600 డాలర్ల నుంచి 22 వేల డాలర్లు నష్టపోవచ్చుంటున్నారు. అసలు బెనిఫిట్ చేయాల్సిందే పేద అమెరికన్లకు. కానీ ట్రంప్ మాత్రం ఎందుకో పేద అమెరికన్ల పొట్టగొట్టాడంటున్నారు అక్కడి డెమొక్రాట్లు, సామాజిక సంస్థలు. అలాగే విద్యార్థుల లోన్లనూ టార్గెట్ చేశారు. స్టూడెంట్స్, అలాగే వర్సిటీలకు నష్టం. క్లీన్ ఎనర్జీ రంగానికి ట్యాక్స్ క్రెడిట్స్ మైనస్. అటు క్లీన్ ఎనర్జీ రంగానికి ట్యాక్స్ క్రెడిట్స్ మైనస్ చేశారు. దీంతో సోలార్, విండ్, ఎలక్ట్రిక్ వెహికల్ రంగాలకు షాకింగ్ గా మారింది. ఈ బిల్లు స్పేస్ బేస్డ్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ ? గోల్డెన్ డోమ్ కోసం ఫండింగ్‌ను కేటాయించినప్పటికీ, అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీలకు అంటే జెఫ్ బెజోస్ సహా మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ వంటి వాటికి నేరుగా ట్యాక్స్ ఇన్సెంటివ్స్ లేదా ఫండింగ్ పై స్పష్టత ఇవ్వలేదు. ఎలాన్ మస్క్ ఈ బిల్లును విమర్శించడానికి ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటి. అటు వలసదారులకు వీసా ఫీజుల్ని పెంచారు. చాలా సబ్సిడీల నుండి ఇమ్మిగ్రెంట్స్‌ను మినహాయించేశారు. దీంతో అమెరికాలో చట్టబద్ధంగా ఉన్న వలసదారులు చాలా నష్టపోతారు. సో ఈ బిల్లు వల్ల ఫెడరల్ డెఫిసిట్ వి3.3–వి3.8 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని, దీనివల్ల భవిష్యత్ తరాలపై రుణ భారం పెరుగుతుందంటున్నారు. సో ఈ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ట్రంప్ ఉత్సాహంగా తీసుకొచ్చినా లాభ నష్టాలపై ఇంకా ఆందోళన తొలగడం లేదు. అమెరికా నుంచి ఇండియాకు డబ్బులు పంపడానికి లిమిట్ పెట్టారా.. వచ్చే ఏడాది జనవరి 1 నుంచే ఔఖీఎల నెత్తిపై ట్రంప్ పెద్దబాంబే పెట్టాడు. 2026 జనవరి 1 నుంచి అమెరికా నుంచి భారత్‌కు పంపే క్యాష్ ఆధారిత ట్రాన్స్ ఫర్స్ పై 1% పన్ను విధించారు. తరచూ ఇండియాకు డబ్బు పంపే వారికి భారమే.

# విజయ్... విజయం సాధించేనా

చెన్నై, జూలై 7, (న్యూస్ పల్స్)రాజకీయాలు, సినిమా ఇండస్ట్రీకి చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. ఏ ఇండస్ట్రీలో అయినా ఒక వెలుగు వెలిగినవారు రాజకీయ రంగ ప్రవేశం చేసి.. తెరపైనే కాకుండా నిజజీవితంలోనూ చక్రం తిప్పిన వాళ్లు ఉన్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, కరుణానిధి, జయలలిత రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. అదే సమయంలో చిరంజీవి, రజినీకాంత్, కమల్ హాసన్ వంటి వాళ్లు.. రాజకీయాల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. ఇక జనసేన పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్.. టీడీపీ, బీజేపీ కూటమిలో ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. ఇప్పుడు తమిళనాట కొత్త పార్టీ పెట్టిన దళపతి విజయ్.. వచ్చే ఏడాది ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడు రాజకీయాలు మొదటి నుంచి సినిమా గ్లామర్‌తో ముడిపడి ఉంటాయి. సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించినవారే.. పాలనలోనూ ప్రజల మన్ననలు పొందినవారు ఉన్నారు. అప్పుడెప్పుడో వచ్చిన ఎంజీఆర్ నుంచి మొదలుపెడితే జయలలిత వరకు.. కరుణానిధి నుంచి కమల్ హాసన్, రజినీకాంత్ వరకు అంతా వెండితెరపై మెప్పించి.. రాజకీయాల్లోకి అడుగుపెట్టినవారే. అయితే వీరిలో అందరూ సక్సెస్ కాకపోయినా కొందరు సీఎం కుర్చీపై కూర్చొని చక్రం తిప్పినవారే. ఇప్పుడు తమిళ రాజకీయాల్లో అడుగుపెట్టిన దళపతి విజయ్ .. పార్టీని పెట్టి వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. తెలుగులో కూడా అప్పట్లో ఎన్టీఆర్ దగ్గరి నుంచి ఇప్పటి పవన్ కళ్యాణ్ వరకు.. పార్టీలను స్థాపించినవాళ్లే. మధ్యలో మెగాస్టార్ చిరంజీవి పార్టీని పెట్టినా.. సీఎం కుర్చీపై కూర్చోకుండానే పార్టీని విలీనం చేశారు. సూపర్ హిట్ అనుకున్న సినిమా బాక్సాఫీస్ వద్ద బద్ధలైనట్లు.. ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో పార్టీలు పెట్టినా.. అవి ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఒంటరిగా ఎన్నికలకు వెళ్తానంటున్న దళపతి విజయ్.. ప్లాన్ ఏ మేరకు సక్సెస్ అవుతుంది తమిళగ వెట్రి కళగం–టీవీకే పార్టీని స్థాపించిన స్టార్ హీరో, దళపతి విజయ్.. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాచాటేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థి విజయ్ అని ఇప్పటికే టీవీకే ప్రకటించింది. ఇక తమిళనాడు రాజకీయాల్లో సినిమా హీరోలు పార్టీలు పెట్టడం, ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. మరోవైపు.. ప్రస్తుత పరిస్థితుల్లో తమిళనాడులో ఉన్న పార్టీలన్నీ ఏదో ఒక పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుని పోటీ చేస్తుండగా.. దళపతి విజయ్ మాత్రం.. టీవీకే ఒంటరిగానే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతుందని సంచలన ప్రకటన చేయడంతో తమిళ రాజకీయాలు హీటెక్కాయి. రాజకీయాల్లోకి వస్తా అని జాప్యం చేయకుండా.. ప్రకటించిన తర్వాత వేగంగా అందుకు ప్లాన్లు సిద్ధం చేసుకున్నారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికలకు ముందే పార్టీని పెట్టిన



విజయ్.. తమ టార్గెట్ 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే అనే పక్కా క్లారిటీతో ముందుకెళ్తున్నారు. ఇక ముఖ్యమంత్రి అభ్యర్థిగా తానే ఉంటానని స్పష్టం చేయడంతో ఫ్యాన్స్‌లో మరింత జోష్ నెలకొంది. ఇక విజయ్‌కి మరీ ముఖ్యంగా యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. విజయ్‌కి యువతలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఇదే దళపతికి అతి పెద్ద దళం. మరోవైపు.. తన సినిమాల్లో తరచుగా అవినీతి, సామాజిక అసమానతలు వంటి అంశాలపై విజయ్ దృష్టి సారించాడు. దీంతో సాధారణ ప్రజలకు చేరువయ్యే అవకాశం లభించింది. పార్టీ స్థాపించిన తర్వాత.. విజయ్ తన అభిమాన సంఘాలను రాజకీయ పార్టీ యూనిట్లుగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని బలహీనమైన సంస్థాగత నిర్మాణంతో కాకుండా.. ముందుగానే బలంగా పార్టీని నిర్మించుకునే ప్రయత్నంలో మునిగిపోయారు.తమిళ రాజకీయాల్లో ఒంటరిగా పోరాటం చేస్తానని ప్రకటించిన విజయ్ దళపతికి అన్ని వైపుల నుంచి గట్టిపోటీ నెలకొననుంది. అటు అధికార డీఎంకేతోపాటు.. అన్నాడీఎంకేతో కూడా టీవీకేకు ప్రత్యర్థిగా ఉంది. సుదీర్ఘ కాలంగా తమిళనాడు రాజకీయాల్లో కేవలం డీఎంకే, అన్నాడీఎంకేల మధ్యే ద్విముఖ పోరు ఉంది. ఈ రెండు పార్టీలకు మాత్రమే క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాలు.. దీర్ఘకాలిక రాజకీయ చరిత్ర, నిధులు ఉన్నాయి. వీటిని ఎదుర్కోవడం దళపతి విజయ్‌కి అతి పెద్ద సవాల్. ఇక తమిళనాడు రాజకీయాలు కేవలం సినీ గ్లామర్‌తోనే గట్టెక్కలేవు అనే విషయాన్ని ఇప్పటికే రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి వారి అనుభవాలు చెబుతున్నాయి. ప్రజల సమస్యలను ఎంతవరకు విజయ్ అర్థం చేసుకుంటాడు.. వాటికి ఎంత సమర్థవంతమైన పరిష్కారాలు చూపుతాడు అనేది తమిళులను నమ్మించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యక్ష రాజకీయ అనుభవం లేకపోవడం విజయ్‌కు ఒక పెద్ద ఎదురుదెబ్బ. పార్టీ సైద్ధాంతిక వైఖరి, విధానాలపై విజయ్ ఎంత స్పష్టత ఇస్తాడు అనేది కూడా కీలకం కానుంది.సినీ నటుడిగా తిరుగులేని స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఎంజీఆర్.. డీఎంకే పార్టీ నుంచి బయటకొచ్చి అన్నాడీఎంకే ( పార్టీని స్థాపించారు. పేద ప్రజల హృదయాలను గెలుచుకుని.. మూడుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన తుదిశ్వాస వరకు అసెంబ్లీలో మెజారిటీని నిలబెట్టుకున్నారు. ఎంజీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు తోడు.. ఆయనకు ఉన్న సినిమా ఇమేజ్ ఆయనను సీఎం కుర్చీలో కూర్చోబెట్టింది. ఎంజీఆర్‌ను ఒక దేవుడిలా ఆరాధించిన తమిళ తంబీలు.. ఆయన చనిపోయిన తర్వాత కూడా అన్నాడీఎంకే వెంటనే ఉన్నారు.ఎంజీఆర్ శిష్యురాలిగా, సినీ హీరోయిన్‌గా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జయలలిత.. పురట్చి తలైవిగా ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ మరణం తర్వాత అన్నాడీఎంకేను సమర్థవంతంగా నడిపి.. ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన జయలలిత.. తమిళ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఎన్నో ఆటంకాలు, అవరోధాలు, కేసులు, అవమానాలు ఎదురైనా.. ధైర్యంగా నిలిచిన పురట్చి తలైవి.. తాను మరణించే వరకు కూడా తిరుగులేని నాయకురాలిగా కొనసాగారు.డీఎంకే అధినేతగా, రచయితగా, సినీ రంగంతో బలమైన సంబంధాలు కలిగి ఉన్న కరుణానిధి.. ఐదుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన వాక్చాతుర్యం, రచనా నైపుణ్యంతో కరుణానిధి తమిళ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. తాను మరణించేవరకు కూడా తమిళ రాజకీయాల్లో చక్రం తిప్పారు. కరుణానిధి తర్వాత ఆయన కుమారుడు ఎంకే స్టాలిన్ ప్రస్తుతం సీఎంగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే ఎంకే స్టాలిన్ కుమారుడు, సినీ హీరో ఉదయనిధి స్టాలిన్ కూడా రాజకీయాల్లోకి అరంగేట్రం చేసి.. ప్రస్తుతం తమిళనాడు డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు.తమిళ రాజకీయాల్లోకి వచ్చి కొత్తగా పార్టీని పెట్టి.. అంతగా సక్సెస్ కాని హీరోలు కూడా ఉన్నారు. రజినీకాంత్, కమల్ హాసన్, కెప్టెన్ విజయ్‌కాంత్ లాంటి వాళ్లు సినీ గ్లామర్ నుంచి రాజకీయాల్లోకి వచ్చినా.. దాన్ని అందిపుచ్చుకోలేకపోయారు. రజినీకాంత్, కమల్ హాసన్‌లకు తమిళ ప్రజల్లో అపారమైన ఫ్యాన్ బేస్ ఉన్నప్పటికీ.. రాజకీయాల్లో వారు ఆశించిన విజయం సాధించలేకపోయారు. దేశీయ ముర్పోక్కు ద్రవిడ కళగం (డీఎండీకే) అనే పార్టీని స్థాపించిన కెప్టెన్ విజయ్‌కాంత్.. రాజకీయాల్లో కెప్టెన్‌గా నిలవలేకపోయారు. అనారోగ్య కారణాలతో 2023లో కెప్టెన్ మరణంతో ఆ పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయింది.గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయాల్లోకి వస్తారని అభిమానులను ఉత్సాహంలో ఉంచిన రజినీకాంత్.. 2020 డిసెంబర్‌లో తాను పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. అయితే అనారోగ్య కారణాలు, ఆధ్యాత్మికత పేరుతో కేవలం నెల రోజుల్లోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని రాజకీయాల్లోకి రావడం లేదని చెప్పడం.. తలైవా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. రాజకీయాలకు సంబంధించి రజినీకాంత్ క్లారిటీగా లేకపోవడం, ఆయన ఆలస్యంగా నిర్ణయం తీసుకోవడం, పార్టీ విధివిధానాలపై స్పష్టత లేకపోవడం, చివరి నిమిషంలో వెనకడుగు వేయడం వంటివి రజినీకాంత్‌కు ప్రతికూలంగా మారాయి.రజినీకాంత్ కంటే ముందుగానే తమిళ రాజకీయాల్లోకి కమల్ హాసన్ అడుగుపెట్టారు.

# ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

**క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి**

**ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి..**

**క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి**

**కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**



ఢిల్లీ: ఖేలో ఇండియా గేమ్స్–2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో ఆర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# మహేష్ బాబుకు మళ్లీ నోటీసులు.

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)సాయి సూర్య డెవలపర్స్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక కమర్షియల్ యాడ్ చేశారు. హీరోలు యాడ్స్ చేయడం మామూలే. అందుకు గాను వాళ్లకు కోట్ల రూపాయల పారితోషికం లభిస్తుంది. యాడ్స్ వల్ల హీరోలకు లాభం అనుకుంటే పొరపాటే. అప్పుడప్పుడు కేసుల్లో కూడా వాళ్ల పేర్లు రావచ్చు. సాయి సూర్య డెవలపర్స్ స్టార్ట్ చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ కోసం మహేష్ చేసిన యాడ్ ఆయన పేరు కేసుల్లో రావడానికి కారణమైంది.సాయి సూర్య డెవలపర్స్, అలాగే సురానా గ్రూప్ కంపెనీలలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి దాంతో ఈడీ (ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్) విచారణ చేపట్టింది. ఆ కంపెనీ యాడ్ చేసిన మహేష్ బాబును విచారణకు రావాల్సిందిగా ఏప్రిల్ నెలలో నోటీసులు ఇచ్చింది.సాయి సూర్య డెవలపర్స్ రియల్ ఎస్టేట్ వెంచర్ కేసులో తాజాగా రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ నుంచి మహేష్ బాబుకు నోటీసులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా వెంచర్ స్టార్ట్ చేశారని, డబ్బులు కట్టిన వినియోగదారులకు స్థలాలు ఇంకా ఇవ్వలేదని సమాచారం. స్థలాలకు బదులు తాము కట్టిన డబ్బులు వెనక్కి తిరిగి ఇవ్వాలని కస్టమర్లు కోరగా అది కూడా సాయి సూర్య డెవలపర్స్ చేయలేదు దాంతో రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ ను వాళ్ళు ఆశ్రయించారు. ఫిర్యాదులో మహేష్ బాబును మూడో ప్రతివాదిగా పేర్కొన్నారు. యాడ్ చేయడమే అందుకు కారణం.సాయి సూర్య డెవలపర్స్ యాడ్ చేసినందుకు మహేష్ బాబు ఐదు కోట్ల 90 లక్షల రూపాయలు తీసుకున్నట్లు సమాచారం. అందులో మూడున్నర కోట్ల రూపాయలు నగదు రూపంలో, రెండున్నర కోట్ల రూపాయలను ఆన్లైన్ ట్రాన్స్ఫర్ ద్వారా తీసుకున్నారట. సినిమాల విషయానికి వస్తే... దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా ఎస్ఎస్ఎంబీ29 మహేష్ చేస్తున్న సంగతి తెలిసిందే.



,ఈ రోజు కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో సందర్శించారు. నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించి, యోగా మరియు జిమ్నాస్టిక్స్ హాళ్లను సందర్శించారుఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎండీ సోని బాల దేవి ఎమ్మెల్యేలు విజయ రమణ రావు మేడిపల్లి సత్యం , సంజయ్ కుమార్ కరీంనగర్ కలెక్టర్ పామేల సత్పతి , స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ డా. రవితేజ,ఇంజనీర్ అశోక్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ భాషడివైఎస్ఓ నరేందర్ సుడా చైర్మన్ నరేందర్ మరియు పలువురు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశిని ఘనంగా నిర్వహించుకున్న డిండి చింతపల్లి గ్రామ ప్రజలు

ఇయ్యాల తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా: జులై 7 నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామంలో ఆదివారం రోజు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలందరూ శివాలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ



దేవాలయ ప్రాంగణంలో జరిగిన పూజల్లో ఉమ్మడిగా భక్తులందరూ సత్యనారాయణ వ్రతములు చేశారు. అనంతరం గ్రామ ప్రజలు గ్రామము చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ దేవాలయాల అభివృద్ధి కోసం గత 15 సంవత్సరాలుగా గ్రామానికి చెందిన భక్తులు వివిధ రూపాలలో తమ వంతు సహకారాన్ని అందిస్తూ ఈ దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నారు అని దేవాలయ అభివృద్ధిలో ఒకరైన విష్ణుమూర్తి తెలియజేశారు. గత 15 సంవత్సరాల క్రితం ఈ దేవాలయంలో కేవలం ఆరుగురు భక్తులు శివమాలలు ధరించి ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయుటకు నిశ్చయించుకున్నాము అని ఆరుగురు భక్తులలో ఒక భక్తుడు తెలియజేశారు. ఈ దేవాలయంలో మరికొంత అభివృద్ధి కోసం దాతలు ఆంజనేయ స్వామి దేవాలయం ముందు శివాలయం ముందు ధ్వజస్తంబాలు ఏర్పాటు కోసం తమ వంతు సహకారం చెయ్యాలి అని విష్ణుమూర్తి తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

# టారిఫ్‌ల విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తోన్న ట్రంప్

## బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు..

వాషింగ్టన్ జూలై 7 టారిఫ్‌ల విషయంలో కఠిన వైఖరి అవలంభిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ సదస్సు వేళ కీలక హెచ్చరికలు చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు తప్పవని హెచ్చరించారు. బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బ్రిక్స్ అనుకూలంగా ఉన్న ఏదేశానికైనా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులూ ఉండవు' అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేళ ట్రంప్ నుంచి ఈ హెచ్చిరకలు రావడం సంచలనంగా మారింది. బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# ఇస్రో చీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడిన శుభాన్షు శుక్లా



బెంగుళూరు: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లా. భారతీయ అంతరిక్ష కేంద్రం చైర్మెన్ వీ నారాయణన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా ఐఎస్ఎస్ వెళ్లిన విషయం తెలిసిందే. తన ఐఎస్ఎస్ ప్రయాణం సురక్షితంగా సాగేందుకు ఇస్రో సహకరించినట్లు శుక్లా చెప్పారు. జూలై 6వ తేదీన మధ్యాహ్నం వీ నారాయణన్‌తో శుక్లా సంభాషించినట్లు ఇస్రో తెలిపింది. శుక్లా ఆరోగ్య సమాచారం గురించి ఆసక్తిగా చైర్మెన్ అడిగి తెలుసుకున్నారు. స్పేస్ స్టేషన్‌లో జరుగుతున్న వివిధ రకాల శాస్త్రీయ పరిశోధనల గురించి కూడా ఆరా తీశారు. అన్ని పరిశోధనలు, కార్యక్రమాలకు చెందిన శుక్లా అనుభవాలను డాక్యుమెంట్ ఛేయాలని ఇస్రో చైర్మెన్ భావిస్తున్నారు. గగన్‌యాన్ ప్రోగ్రామ్ చేపడుతున్న నేపథ్యంలో శుక్లా అనుభవాలు ఉపయోగపడుతాయని ఇస్రో అంచనా వేస్తున్నది.

# పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శ

త్రిపురారం, జూలై 07 : త్రిపురారం మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన కళాకారుడు కలకొండ శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం దుగ్గేపల్లి గ్రామానికి చెందిన కందుల రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొనకంచి సత్యనారాయణ కంటి ఆపరేషన్ చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మాజీ మార్కెట్ ఛైర్మన్ కామర్ల జానయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గుండెబోయిన వెంకన్న, భైరం కృష్ణ, అనుముల శ్యామ్‌సుందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మజ్జిగపు వెంకట్‌రెడ్డి, జంగిలి శ్రీను, పొలగాని నరసింహాగౌడ్, చింతకాయల యాదయ్య, వెంకటయ్య, మడుపు వెంకటేశ్వర్లు, ధనావత్ రవి, కొండలు, రామలింగయ్య, సందీప్, గోపి, ఇసాక్ పాల్గొన్నారు.



# గంజాయి, ఇసుక మాఫియాకు అడ్డాగా కోదాడ : మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



...ందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య ...తో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ...తో పాటు గ్రామాలకు విస్తరించడంతో ...డ మండలం దొరకుంట, అనంతగిరి ...ంగా ఆయన ప్రస్తావించారు. గతంలో ...మార్‌రెడ్డి, ఉత్తమ్ పద్మావతి ఇప్పుడేం ...మద్దతుతో గంజాయి, ఇసుక అక్రమ ...క్ష్యమని గొప్పలు చెప్పుకునే మంత్రి ఉ... గాడి తప్పిందన్నారు. పైలట్ ప్రాజెక్ట్ ... ఇసుకను తరలిస్తూ ఎక్కువ రేటుకు అమ్ముతున్నప్పటికీ పట్టించుకునే దిక్కేలేదని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణాలు, పల్లెలు పచ్చదనంతో కళకళలాడితే, నేడు గ్రామాల్లో ట్రాక్టర్ డీజిల్‌కు డబ్బులు లేక పారిశుధ్యం లోపంతో కంపు కొడుతున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఎన్ని సమీక్షలు చేసినా ఆచరణలో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదన్నారు. కోదాడ ప్రభుత్వ దవాఖానాలో రెండేడ్లుగా ప్రసూతి వైద్యురాలు లేక నిరుపేదలు ప్రైవేట్ దవాఖానాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు రైతులకు అవసరమైన యూరియాను కూడా సకాలంలో సరఫరా చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేసి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కవిత, రమేశ్, నర్సిరెడ్డి, భూపాల్ రెడ్డి, సురేశ్, నయీమ్, మధుసూదన్ రెడ్డి, కర్ల సుందర్ బాబు, లలితా రామారావు, వెంకట్, చంద్రశేఖర్, ఇమ్రాన్ ఖాన్, ఉపేందర్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, జూలై 7 : నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్, చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నోట్‌బుక్స్, వివిధ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా వాసవి మిత్ర మండలి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, పేదల సంక్షేమానికి కృషి చేయడం హర్షనీయమన్నారు.



అనంతరం వాసవి మిత్ర మండలి ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవివాత్ర మండలి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది నాగరాజుగుప్తా. రెబిల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు నందిని, ప్రతినిధులు రాముని తిరుమల్లేశ్, గంప కృష్ణ, అమర కృష్ణ, అనుముల నర్సింగ్‌రావు, నగేశ్, శ్రావణ్‌కమార్, ముత్యాలు, శ్రీనివాస్, చందా సంతోష్, కూర శ్రీనివాస్, మురళి, వీబీవీ.కృష్ణ, నాగేశ్వర్‌రావ, హనుమంత్‌రావు, రామచంద్రా, తారకేశ్వర్, భగవాన్, కైలాసం, సంతోష్, శ్రీనివాస్, జగదీష్, నాగరాజు, తాటి శ్రీనివాస్, నవీన్, అరుణ్, శివ, గిరిబాబు, నేమూరి మహేశ్‌గౌడ్, ఎంకిరాల నర్సింహ్మా, లక్ష్మినారాయణ, బాల్‌రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'పై సుప్రీంలో పిటిషన్‌లో.. ఈ నెల 10న విచారించనున్న సర్వోన్నత న్యాయస్థానం..

ఓటర్ జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సాఐఖీ) ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈ నెల 10న సుప్రీంకోర్టు విచారించనున్నది. ఈ కేసులో దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యల చెల్లుబాటును పరిశీలించనున్నట్లు పేర్కొంది. పలువురు పిటిషన్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి బెంచ్ గురువారం కేసును విచారించేందుకు అంగీకరించింది. ఈ పిటిషన్‌లపై ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేయాలని బెంచ్‌ను సిబల్ కోరగా.. విచారణ జరుగుతుందని జస్టిస్ సుధాన్షు తెలిపారు. బిహార్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సాఐఖీ) నిర్వహించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను సవాల్ చేస్తూ ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా,



టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాతో పాటు ఏడీఆర్ సంస్థ పిటిషన్ దాఖలు చేశారు. ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సాఐఖీ) ప్రక్రియను వెంటనే అమలు చేయాలని ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను కొట్టివేయాలని మనోజ్ ఝా కోరారు. ఈసీ ఉత్తర్వులు ఉత్తర్వు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు-వ్యక్తిగత స్వేచ్ఛ), ఆర్టికల్ 325 (కులం, మతం, లింగం ఆధారంగా ఎవరినీ ఓటరు జాబితా నుంచి మినహాయించకూడదు), ఆర్టికల్ 326 (18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులు)లను ఉల్లంఘిస్తుందని.. ఆదేశాలను రద్దు చేయాలని మనోజ్ ఝా కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సాఐఖీ) రాజ్యాంగంలోని నిబంధనలు ఉల్లంఘించిందని ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే దేశంలో పెద్ద సంఖ్యలో ఓట్లు కోల్పోయే అవకాశం ఉంటుందని పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలను బలహీనంగా మారుస్తుందన్నారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఆఖీ) సైతం పిటిషన్ దాఖలు చేసింది.

# అక్రమ సంబంధం అనుమానంతో ఒకరికి కత్తిపోట్లు

నాగర్ కర్నూలు,భార్య మీద అనుమానంతో ఓ వ్యక్తిని కత్తితో పొడిచిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. వెల్దండ మండలం రాచూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన చిలకమర్తి బాలసుబ్రమణ్యం అనే వ్యక్తి పై చేసిన కత్తిపోట్ల కలకలం లేపింది.. రాచూరు గ్రామానికి చెందిన మాడుగుల సదా మంత్, భార్య, బంధువు అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో సర్జరీ కోసం చేరారు. భార్య అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న ఏపీకి చెందిన చిలకమర్తి సుబ్రమణ్యం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ఇద్దరి మధ్య చనువు పెరగడంతో తరచూ కలుసుకు వస్తున్నారు... ఇద్దరి ప్రవర్తన భర్తకు అనుమానం వచ్చింది. దాంతో బాలసుబ్రహ్మణ్యాన్ని గ్రామానికి పిలిపించి ఆమె ఇంట్లోనే ఇద్దరు కలిసి మద్యం సేవించారు. నా భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుంటావా అంటూ అతనిపై దాడి చేసి కత్తితో మూడు పోట్లు పొడిచాడు దాంతో అతను అరుపులు కేకలు పెట్టుకుంటూ తప్పించుకుని కల్వకుర్తి ఆసుపత్రికి చేరాడు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై గురుమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# యూరియా అవసరం మేరకు మాత్రమే వాడాలి : వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ



కొమురవెల్లి, జూలై 7 : రైతులు అవసరం మేర మాత్రమే యూరియాను వాడాలని కొమురవెల్లి మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ యూరియా తేలికగా నీటిలో కరుగుతుందని, గాలిలో కలిసిపోవడం వలన గాలి, నీరు కాలుష్యం అవుతుందన్నారు.ఎక్కువ యూరియా వాడటం వలన ధాన్యపు పైర్లు విపరీతంగా పెరిగి పడిపోవడమే కాకుండా పూత ఆలస్యంగా వచ్చి పంటకాలం పెరుగడంతోపాటు తాలు గింజలు వస్తాయన్నారు. అధికంగా యూరియా వాడటం వలన పంట చేను దగ్గరికి చీడపీడలు సులభంగా చేరుతాయన్నారు. అదే విధంగా పెట్టుబడులు పెరిగి దిగుబడి తగ్గుతుందన్నారు. కాబట్టి రైతులు యూరియా తక్కువగా వాడి ఎక్కువ లాభాలు పొందాలన్నారు.

# వైటీపీఎస్ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం : మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



దామరచర్ల, జులై 07 : యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడెంలో మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వాసితులు, రైతులతో ఆయన సమావేశమయ్యారు. తాళ్లవీరప్పగూడెంలో రైతులు నాడు భూ సేకరణకు అభ్యంతరం తెలిపితే అప్పటి మంత్రి జగదీశ్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తాను ప్లాంట్ ఏర్పాటుతో జరిగే అభివృద్ధిని వివరించి స్థానికులను ఒప్పించి భూసేకరణ జరిగేలా చొరవ తీసుకున్నామని తెలిపారు.కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్వాసితులకు అన్యాయం చేస్తుందని ఆక్షేపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నిర్వాసితులకు న్యాయం చేసేంత వరకు పోరాడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండీ. యూసుఫ్, అంగోతు హాతీరాం నాయక్, కటికం సైదులురెడ్డి, సోము సైదిరెడ్డి, దారగని వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, కొనకంచి నర్సయ్య, నల్లబద్దీ సైదయ్య, గోవిందు, కందుల నాగిరెడ్డి, ప్రకాష్ నాయక్, పర్షియా నాయక్, హానిమి రెడ్డి, నేనావత్ బాలూనాయక్, కొట్యానాయక్, వినోద్ నాయక్, అనిల్ నాయక్, సురేశ్ నాయక్ రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో నీట మునిగిన బ్యాంకు.. కోట్లలో నష్టం అంచనా

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు.కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్‌లు వంకరపోయాయి.మరోవైపు వరద నీటి వల్ల ఆ బ్యాంకులోని లక్షలాది నగదుతోపాటు లాకర్లలో ఉన్న నగలు, డబ్బు, ఇతర పత్రాలు పాడై ఉంటాయని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. కోట్లలో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. దీంతో వ్యాపారులు, కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఆ బ్యాంకు నుంచి కొట్టుకుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా ఉండేందుకు స్థానికులు అక్కడ కాపలా ఉన్నారు.



ఇయ్యాల తెలంగాణ

మంగళవారం, 08-07-2025

# వాటర్ వార్...

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)తెలంగాణలో డైవర్షన్ రాజకీయాలు నడుస్తున్నాయా? అధికార పార్టీ లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోందా? రోజుకో అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల అటెన్షన్‌ను తనవైపు డైవర్ట్ చేస్తోందా? బీజేపీని కార్నర్ చేసేందుకు బీఆర్ఎస్ వేసిన ఎత్తుగడా? అవుననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. అసలు ఏం జరుగుతోంది? శనివారం కేటీఆర్.. ఆదివారం హరీష్‌రావు.. అధికార పార్టీ నేతలు లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తోంది బీఆర్ఎస్. రేవంత్ సర్కార్‌ని ఇరుకున పెట్టేందుకు రోజుకో అంశాన్ని తెరపైకి తెస్తున్నారు ఆ పార్టీ నేతలు. పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందన్నది ఎమ్మెల్యే హరీష్‌రావు మాట. హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ గట్టిగానే కౌంటరిచ్చారు. ప్రతీ ఏడాది జులై చివర్లో లేకుంటే ఆగస్టు మొదటి వారంలో కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి పంటలకు నీరందిస్తామని తెలిపారు. ఈసారి అదే విధానం అమలు చేస్తామని, ఈ విషయంలో రైతులు సందేహించాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలంటూ హరీష్‌రావు పదే పదే మాట్లాడటాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి బీఆర్ఎస్.. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ రైతులను మోసం చేయాలని చూస్తోందన్నారు. బీఆర్ఎస్ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి సదరు మంత్రి ఉత్తమ్. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదారిలో పోసిన విషయం మరిచిపోయారా? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గర కన్నెపల్లి పంప్ హౌజ్? నుంచి నీటిని లిఫ్ట్ చేసి తర్వాత అన్నారం, సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఆ మూడు బ్యారేజీలను తప్పుడు సాంకేతిక టెక్నాలజీతో గత ప్రభుత్వం నిర్మించిందని, ఈ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్‌డీఎస్ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంతకీ బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ఏమన్నారు? కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీరు తీసుకునే స్థాయి కంటే రెండున్నర మీటర్లు ఎక్కువ ఎత్తులో నీళ్లు ఉన్నాయన్నారు. అయినా మోటార్లను ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడిగడ్డ సంబంధం లేకుండా కన్నెపల్లి నుంచి నీళ్లు తీసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. సాగునీటి కోసం రైతులు అల్లాడు తుంటే, ప్రభుత్వం ఈ విషయంలో ఉదాసీనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. రైతులను ఆదుకోవడానికి తక్షణమే పంప్‌హౌస్ మోటార్లను ప్రభుత్వం ప్రారంభిస్తుందా లేకుంటే తాము వెళ్లి ఆన్ చేస్తామని నిలదీశారు. అన్ని జిల్లాల నుంచి లక్షలాది మంది రైతులతో పంప్‌హౌస్‌కి మోటార్లను ఆన్ చేస్తామని హెచ్చరించారు హరీష్‌రావు.

# గులాబీ నేతల సైలెంట్ ఎందుకు..

కరీంనగర్, జూలై 7, (న్యూస్ పల్స్)తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది కరీంనగర్ జిల్లానే.. అంతేకాకుండా గులాబీ పార్టీకి ఆజిల్లానే ఊపిరి పోసింది.. అప్పుడు తెలంగాణ ఉద్యమ సమయంతో పాటు.. అధికారంలోకి రావడంలో కరీంనగర్ జిల్లానే అండగా నిలిచింది.. అలాంటి జిల్లాలో బిఆర్ఎస్ నేతలు కొంతకాలంగా పూర్తిగా సైలెంట్టై పోయారు. కీలక నేతలంతా హైదరాబాద్‌లోనే మకాం వేస్తున్నారు. ఒక్కటి.. రెండు కార్యక్రమాలు చేసి.. చేతులు దులుపుకుని వెళ్లి పోతుండటంతో గులబీ శ్రేణులకు దిశానిర్ధేశం లేకుండా పోయిందంట. బీఆర్ఎస్‌కు కంచుకోటగా నలిచిన కరీంనగర్ జిల్లా. గతంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ పార్టీకి కంచుకోట.. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి 2018 ఎన్నికల వరకు.. అక్కడ ఆ పార్టీ పట్టు నిలుపుకుంటూ వచ్చింది. అన్ని ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ ఖాతాలో పడ్డాయి. 2023 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గాలిలో?13 స్థానాలకు గాను 5 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. మిగతా నియోజకవర్గాల్లో కూడా గట్టి పోటీ ఇచ్చింది. సహజంగా కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత తొలి 6 నెలలు ప్రతిపక్షాలు సైలెంట్‌గా ఉంటాయి. 16 నెలలు గడుస్తున్నా కనపించని బీఆర్ఎస్ దూకుడు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా.. బీఆర్ఎస్ దూకుడు మాత్రం కనబడటం లేదు. ఇప్పటికీ కరీంనగర్ జిల్లాలో గులాబీ పార్టీ క్యాడర్ బలంగానే ఉంది.. హుజురాబాద్ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి ఒక్కరే కాస్తా దూకుడుగా వెళ్తున్నారు. మిగితా నేతలంతా.. ఏదైనా పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమం ఉన్నప్పుడు మాత్రమే స్పందిస్తున్నారు. కేటిఆర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మాత్రం హడావుడి చేస్తున్నారు. మిగితా సమయాల్లో చడీ చప్పుడు చేయడం లేదు. మాజీ ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, పుట్ట మధు, కోరుకంటి చందర్. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులంతా సైలెంటయ్యారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధు, రామగుండం మాజీ ఎంఎల్ఏ కోరుకంటి చందర్, మానకొండూరు మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్, హుస్నాబాద్ మాజీ ఎంఎల్ఏ సతీష్ బాబు తదితర నేతలు పూర్తిగా దూకుడు తగ్గించారు. గెలిచిన ఎంఎల్ఏలు మాత్రం అప్పుడప్పుడు ప్రెస్ మీట్ పెడుతూ ఉన్నామంటే ఉన్నాం అనిపించుకుంటున్నారు. సైలెంట్ అయిన మాజీ మంత్రి గంగుల కమలాకర్. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇక్కడ మాత్రం అందుకు తగ్గట్టుగా సమావేశాలు జరగడం లేదు. క్యాడర్ను ఏ మాత్రం సమయత్తం చేయడం లేదు. మెజారిటీ నేతలు అంతా హైదరాబాద్లో ఉంటున్నారు. పార్టీ ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే మాత్రం నియోజకవర్గాలకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించి వెళ్తున్నారు. ఎప్పుడు దూకుడుగా ఉండే మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా సైలెంట్ అవ్వడం చర్చనీయాంశంగా మారింది. సమయం చూసి దూకుడు పెంచుతారంట. గతంలో తరచూ పార్టీ సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు.. ఇప్పుడు ఆరు నెలల నుంచీ ఒక్క సమావేశం కూడా నిర్వహించ లేదు. ప్రధాన పార్టీ బీఆర్ఎస్ సైలెంట్గా ఉండటంతో.. కాంగ్రెస్‌తో పాటు బిజెపి ఆ జిల్లాలో బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అయితే తాము సమయం చూసి దూకుడు పెంచుతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారంట. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి కాంగ్రెస్‌కి గుణపాఠం చెబుతామని క్యాడర్‌కి భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారంట. అదేమంటే ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ముందుకు రావడం లేదని అంటున్నారంట. మరి గులాబీ నేతలు యాక్టివ్ అయ్యేది ఎప్పుడో కాని అప్పటికి ఆ పార్టీ క్యాడర్ చెల్లచెదురు అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది. మొత్తమ్మీద జిల్లా బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ పగ్గాలు చేజారక మౌనముద్ర దాలుస్తుండటం .. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమవ్వడం, తమ నేతలు అడ్రస్ లేకుండా పోవడంతో జిల్లా పార్టీ శ్రేణులు ఏ చిన్న పని వచ్చినా దిక్కులు చూడాల్సి వస్తోందంట.




# జూలై 9న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పొన్నూరు, జూలై 07 :కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలమైనటువంటి 40 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి యజమానుకు అనుకూలముగా చేసినందుకు నిరసనగా సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణము ఐలాండ్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోర్స్ వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని దానిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటున్నారని పొన్నూరులో కూడా కార్మిక వర్గం ఉద్యోగులు భారీ సంఖ్యలో జూలై 9వ తేదీన సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడుకొండలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్నామని ఆ సంక్షేమ బోర్డు ద్వారా గతంలో గత ప్రభుత్వాలు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు గానీ, చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు గానీ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం ఇచ్చారని గత ప్రభుత్వ కాలము నుండి కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఏమి ఇవ్వలేదని, ఇప్పుడు సంక్షేమ బోర్డులో నిధులు వాడుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఇవ్వలేని 46 వేల క్లైములను లను మేము పరిష్కరిస్తామని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయకుండా అన్యాయం చేస్తుందని అన్నారు సంక్షేమ బోర్డుని కాపాడుకునేంతవరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎక్కడో ఒకచోట పవన్ కళ్యాణ్ ఆయన నియోజకవర్గంలోని ఎలక్ట్రీషన్కు 40 మందికి మాత్రమే కిట్లు ఇచ్చారని రాష్ట్రంలో ఉన్న మిగతా కార్మికులంతా కూడా భవన నిర్మాణ కార్మికులే కాబట్టి ఆయన ఇచ్చినటువంటి వాగ్దానం మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శివాజీ, సూరిబాబు, కోటేశ్వరరావు, రామయ్య, రాడ్ బెండింగ్ యూనియన్ నాయకులు సంజీవరావు, సుబ్బారావు, పెయింటింగ్ యూనియన్ నాయకులు హెబ్రీజర్ బాబు, రంగా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐలాండ్ సెంటర్ నుండి బైక్ ర్యాలీ కూరగాయల మార్కెట్ ఎమ్మార్వో ఆఫీస్ మీదుగా ఏపీఎస్ఆర్టీసీ డిపో వరకు తిరిగి ఎస్ పి పి రోడ్ గుండా ఐలాండ్ సెంటర్ కు చేరింది. జులై 9వ తేదీన జరిగే దేశదేపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని కాపాడుకుంటామని కార్మికులు ప్రతిజ్ఞ చేశారు.

# కొత్త ఆటోలపై కీలక రూల్స్, మాఫియాకు చెక్!

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్) హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్. కొత్త ఆటోల కొనుగోలుపై ఆంక్షలను ఇటీవల ఎత్తేసిన ప్రభుత్వం ఇప్పుడు మరిన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. మాఫియాకు అడ్డుకట్టవేసేలా కీలక నిర్ణయం తీసుకుంది. సిండికేట్‌లకు అవకాశం లేకుండా రూల్స్ ఫ్రేమ్ చేసింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. అవుటర్ రింగ్‌రోడ్ పరిధిలోపు ఉన్న వాళ్లకు మాత్రమే అవకాశం కల్పిస్తోంది.ఈ మధ్యనే ప్రభుత్వం 65 వేల ఆటో పర్మిట్‌లకు ఓకే చెప్పింది ప్రభుత్వం. ఇందులో ఎలక్ట్రిక్ ఆటోలు 20 వేలు ఉంటే 10 వేల ఎల్పీజీ, మరో 10 వేలు సీఎన్‌జీ పర్మిట్‌లు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న ఎల్పీజీ, డీజిల్, పెట్రోల్ ఆటోలకు మార్పులు చేర్పులు చేసుకొని ఎలక్ట్రిక్‌గా మార్చుకునే వెసులుబాటు కల్పించింది. ఈ పర్మిట్‌లు ఎవరికి ఇవ్వాలనే అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జీవో 263కి అనుగుణంగా ఈ రూల్స్‌ను రూపొందించారు. హైదరాబాద్‌లో పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా ఆదివారం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది రవాణాశాఖ. తెలంగాణలోని ఏ డీలర్ వద్దైనా సరే ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపింది. అయితే హైదరాబాద్‌లో ఆ ఆటో తిప్పాలనుకునే వారు మాత్రమ లోకల్‌గా డ్రైవింగ్ లైసెన్స్, ఓఆర్ఆర్‌లోపు అడ్రెస్ ప్రూఫ్ ఉండాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్టు కచ్చితంగా ప్రూఫ్‌లు ఇవ్వాలి. కొనుగోలుదారుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత పూర్తిగా డీలర్లకే విడిచిపెట్టారు. వాహనం కొనుగోలు చేసినప్పుడు సదరు వ్యక్తి ఆటో లేదా కారు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, పుట్టిన తేదీ, ఔటర్ పరిధిలో ఉంటున్నట్టు రెండు అడ్రస్ డాక్యుమెంట్స్ ఇవ్వాలి. ఆ తర్వాత వాహనం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతోంది. వాహనం కొనుగోలుదారు ఇచ్చిన వివరాలు సరిగా ఉంటే ప్రక్రియను ప్రారంభించి వాటిని సదరు డీలర్లు సీఎఫ్ఎస్‌టీ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంటర్ చేయాలి. ఆ వివరాలను ఆర్టీఏ అధికారులు పరిశీలిస్తారు. 24 గంటల్లోనే దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి ఇచ్చిన వివరాలు సరైనో కావో నిర్ధారించుకున్న తర్వాతే వాహనం కొనుగోలు ప్రక్రియ ముందుకెళ్తుంది. ఒకసారి ఆర్టీఏ అధికారులు సదరు వ్యక్తి వివరాలు నిర్ధారించిన తర్వాత డ్రైవర్లు వాహనం కొనుగోలు చేయాలి. ఈ కొనుగోలు కూడా 60 రోజుల్లో పూర్తి చేయాలి. ఆర్టీఏ అధికారుల నుంచి అనుమతులు వచ్చిన 60రోజులు అంటే రెండు నెలలోపు ఆటో కొనుగోలు చేయకుంటే ఆ అనుమతులు ఆటోమేటిక్‌గా రద్దు అవుతాయి. పర్మిట్లకు ఉన్న డిమాండ్ దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే పాత ఆటో పర్మిట్ ఉందని దాని స్థానంలో కొత్త ఆటో కొనేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఈ పర్మిట్‌ల ప్రక్రియ సజావుగా సాగేందుకు కొత్త సాఫ్ట్‌వేర్ క్రియేట్ చేశారు.



ఆటో కొనుగోలు చేయాలనుకునే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ అడ్రెస్‌తోపాటు మరో అడ్రెస్ ప్రూఫ్ ఏదైనా చూపించాలి. ఇలా చూపించి పర్మిషన్ తీసుకున్న వ్యక్తులకు ఒకరికి ఒక ఆటో పర్మిషన్ మాత్రమే ఇస్తారు. గతంలో ఆ వ్యక్తి పేరుపై ఆటో రిక్షాలు ఉంటే మాత్రం అనర్హులుగా ప్రకటిస్తారు. తన పేరు మీద ఎలాంటి ఆటో పర్మిషన్ లేదని అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. నిరుపేదలకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయంతో ఎక్కువ మంది లబ్ధిపొందాలని ప్రభుత్వం చూస్తోంది. ముందుగా వచ్చిన వాళ్లకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. డీలర్లు కూడా ఆర్టీఏ అనుమతులు వచ్చిన వారికే ఆటోలు అమ్మాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలి. ప్రాసెసింగ్ పేరుతో , ఇతర సర్వీసుల పేరుతో డబ్బులు వసూలు చేయడం నేరం అవుతుంది. బ్లాక్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఇలాంటి ఒక్క ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని రవాణా శాఖ హెచ్చరించింది. పర్మిట్‌లను తమ గుప్పెట్లో పెట్టుకుంటున్న ఫైనాన్షియర్‌లు కాసులు దండుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకొచ్చిన విధానంతో కొంత వరకు మార్పు వచ్చే అవకాశం ఉందని ఆటో డ్రైవర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఉన్న పర్మిట్‌లు చూపించే కొత్త ఆటోలు కొనుగోలు చేస్తున్నారు. దీనికి కూడా ప్రభుత్వం నో చెప్పడం అక్రమ వ్యాపారనికి అడ్డుకట్టపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కుంగింది బ్యారేజి కాదు, మీ బ్రెయిన్ ఉత్తం గారు.

**మాజీ మంత్రి , ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

హైదరాబాద్,ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తీరు బోడిగుండుకు మోకాలికి ముడి పెట్టినట్లు ఉంది.మోటార్లు ఆన్ చేసి పొలాలకు నీళ్లు ఇవ్వాలని మేం అడిగితే, కుంగిన బ్యారేజ్ నుంచి ఎత్తిపోయాలా అని ప్రశ్నిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కుంగింది బ్యారేజి కాదు, మీ బ్రెయిన్ ఉత్తం గారు. మేడిగడ్డలో ఒక్క పియర్ కుంగితే, మీ బ్రెయిన్ మాత్రం మొత్తం కుంగినట్లుంది. అసలు బ్యారేజీకి, మోటార్లు ఆన్ చేయడానికి ఏమైనా సంబంధం ఉందా ఉత్తం గారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి అజ్ఞానాన్ని బయట పెట్టుకుంటున్నారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మినిమం డ్రా లెవల్ 93.5 మీటర్లు అయితే 96 మీటర్ల ఎత్తున నీళ్లు ప్రవహిస్తున్నాయి.. కన్నెపల్లి పంపు హౌస్ మోటార్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశాం. అది చేయకుండా మళ్ళీ అవే బురద రాజకీయాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.గోదావరి నీళ్లను రైతుల పొలాలకు మళ్లించాలని మేము అడుగుతుంటే, సాకులు చెబుతూ నీళ్లు కిందకు వదులుతున్నారు. 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన రికార్డు ఎలా సాధ్యం అయ్యింది ఉత్తం గారు? మీ 19 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెక్ డాం నిర్మించారా? ఒక్క చెరువు పూడిక తీశారా? కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చారా? కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ సిస్టమ్ వల్లనే రిజర్వాయర్లు నిండాయి, చెక్ డ్యాంలు చెక్ డ్యాంలు మత్తళ్లు దుంకాయి, చెరువులు నిండుకుండలా మారాయి, భూగర్భ జిల్లాలు పెరిగాయి, పొలాలకు నీళ్ళు అందాయి.బిఆర్ఎస్ సాధించిన ఘనతను, కాంగ్రెస్ ఘనతగా చెప్పుకుంటూ తిరగటం తప్ప మీరు చేసింది ఏముంది?కల్వకుర్తి విషయంలో మీరు ఇచ్చిన ప్రెస్ నోట్ లోనే మీకు సమాధానం ఉంది. నీటి నిల్వల ఆధారంగా ఒక్కో ఏడాది ఒక్కో తేదీన లిఫ్టులు ఆన్ చేస్తుంటారు. మే 30న శ్రీశైలానికి వరద వస్తే ఇప్పటివరకు కల్వకుర్తి మోటార్లు ఎందుకు ఆన్ చేయలేదు. వరద రూపంలో నీళ్లు కిందకు తరలి వెళ్తుంటే జులై, ఆగస్టు అంటూ ముహూర్తాల కోసం ఎందుకు చూస్తున్నారు?రైతు సంక్షేమం పట్ల మీకున్న చిత్తశుద్ధి ఇదేనా?మొద్దు నిద్ర వీడి, కెసిఆర్ గారు డిమాండ్ చేసినట్లు మోటార్లు ఆన్ చేయండి.. పంట పొలాలకు నీళ్ళు ఇవ్వండి.లేదంటే మీ నిర్లక్ష్యం వల్ల వచ్చే కృత్రిమ కరువుకు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



# కర్పూరంతో అసంఖ్యాకమైన ఆరోగ్య ఉపయోగాలు

**-ఆయుర్వేద చికిత్సలో కర్పూరాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు**

**-కర్పూరం ఎన్ని రకాలో తెలుసుకుందాం**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కర్పూరం అనేది మనకి తెలిసినంతవరకు సుగంధంగానూ, కొన్ని వంటకాలలోనూ, హిందువులు తమ పూజాకార్యక్రమాలలో దేవునికి హారతి ఇవ్వడానికి ఉపయోగిస్తారు. ఇది మైనములా తెల్లగానూ పారదర్శకంగానూ ఉండే ఒక ఘాటైన వాసన గల పూజా ద్రవ్యము. ఇది రసాయనాలతో కృత్రిమంగా తయారయింది అనుకుంటారు. చాలామంది. కానీ, కర్పూరం చెట్టు నుండి ఉత్పత్తి అవుతుంది అన్నది అక్షర సత్యం. అండి కర్పూరం కాంఫర్ లారెల్ లేదా సిన్నమొముం క్యాంఫొర (కుటుంబం: లారేసీ ) అనే చెట్టునుండి లభ్యమవుతుంది. కర్పూరాన్ని ఆ చెట్ల ఆకులు, కొమ్మలనుండి తయారు చేస్తారు. అలాగే కొన్ని రకాలైన తులసి(కర్పూర తులసి)జాతులనుడి కూడా కర్పూరాన్ని తయారుచేస్తారు. కర్పూర చెట్ల కాండంమీద గాట్లు పెడతారు. ఆ గాట్లలోంచి పాలు వస్తాయి. ఆ పాలతో కర్పూరం తయారౌతుంది. కర్పూరం చెట్టు వంద అడుగుల వరకూ పెరిగే సుందరమైన నిత్య హరిత వృక్షం. చక్కని సువాసన కలిగిన పట్ట కలిగి ఉంటుంది. ఆకులు పొడవుగా ఉండి ఫిబ్రవరి, మార్చి నెలల్లో రాలతాయి . పువ్వులు చిన్నవిగా ఉంటాయి. పండ్లు ముదురు ఆకుపచ్చని రంగులో ఉండి అక్టోబర్‌లో పక్వానికి వస్తాయి. ఈ చెట్లు చైనా, జపాన్ దేశాల్లో విస్తారంగా పెరుగుతాయి. మన దేశంలో దీనిని నీలగిరి కొండల్లో పెంచుతారు. అలాగే మైసూర్‌లోనూ, మలబార్ ప్రాంతంలోనూ కర్పూరం చెట్లు కనిపిస్తాయి.కర్పూరం చాలా రకాలుగా ఉంటాయి. ఒక్కో రకం ఒక్కో విధంగా మనకి ఉపయోగ పడుతుంది.చపచ్చకర్పూరం: కర్పూరం చెట్టు వేర్లు, మాను, కొమ్మలను నీళ్లలో వేసి మరిగించి, డిస్టిలేషన్ పద్ధతిలో సేకరించే కర్పూరాన్ని పచ్చకర్పూరం అంటారు. దీనిని ఔషధ ప్రయోగాలకు వాడుకోవచ్చు. దీనిని ఎక్కువగా వంటలలో వాడతారు. కాటుకని ఈ పచ్చ కర్పూరంతోనే చేస్తారు. అంజనం వేయడానికి కూడా దీనినే వాడతారు.చహారతి కర్పూరం: టర్‌పెన్‌టైన్ నుంచి రసాయనిక ప్రక్రియ ద్వారా తయారుచేసే కృత్రిమ కర్పూరాన్ని హారతి కర్పూరం (సి10హెచ్16ఓ) అంటారు. దీనిని ఔషధ ప్రయోగాలకు వాడకూడదు.చరస కర్పూరం: చిన్న పిల్లలకి ఒంట్లో ఉన్న దోషాలు పోవడానికి ఆముదంతో కలిపి కర్పూరం పట్టిస్తారు. దానిని రస కర్పూరం అంటారు.చభీమసేని కర్పూరం: సహజముగా మొక్క నించి తయారుగా లభించే కర్పూరాన్ని భీమసేని కర్పూరం లేదా అపక్వ కర్పూరం అంటారు. దీనిని ఔషధ ఉపయోగాలకోసం విరివిగా వాడుతూ ఉంటారు.చసితాభ్ర కర్పూరం: ఇది తెల్లని మేఘంలాగా కనిపిస్తుంది కనుక దీనికి ఆ పేరు వచ్చింది.చహిమవాలుక కర్పూరం: ఇది మంచులాంటి రేణువులు కలిగి ఉంటుంది.చఘనసార కర్పూరం: ఇది మేఘంలాంటి సారం కలిగినది.చహిమ కర్పూరం: ఇది మంచులాగా చల్లగా ఉంటుంది.ఇవే కాక ఉదయ భాస్కరము, కమ్మ కర్పూరము, ఘటికము, తురు దాహము, హిక్కరి, పోతాశ్రయము, పోతాశము, తారాభ్రము, తుహినము, రాత్రి కరము, విధువు, ముక్తాఫలము, రస కేసరము, ప్రాలేయాంశువు, చంద్ర నామము, గంబూరము, భూతికము, లోక తుషారము, శుభ్ర కరము, సోమ సంజ్ఞ, వర్ణ కర్పూరం, శంకరావాస కర్పూరం, చీనా కర్పూరం అని చాలా రకాల కర్పూరాలున్నాయి.కర్పూరం వలన అసంఖ్యాకమైన ఆరోగ్య ఉపయోగాలు ఉన్నాయి. ఆయుర్వేద చికిత్సలో కర్పూరాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అసలు కర్పూర సువాసన పీలిస్తే చాలు శారీరక రుగ్మతలన్నీ పోయినట్లు, సేద తీరినట్లు ఉంటుంది. మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

కొన్ని ముఖ్యమయిన ఆరోగ్య లాభాలు:1. స్వల్ప గుండె సమస్యలు, అలసట సమస్యలకు కొద్ది మొత్తం కర్పూరం వాడితే ఫలితముంటుంది.2. అన్ని రకాల ఆర్థరైటిస్, రుమాటిక్ నొప్పుల నివారిణిగా, నరాల సంబంధమైన సమస్యలు, వీపు నొప్పికి కూడా ఇది బాగా పనిచేస్తుంది.

3. పుండ్లు మానడానికి, పిల్లలకు గజ్జి, బొబ్బలు తగ్గడానికి, బ్రాంకయిటిస్, పలు రకాల ఇన్ఫెక్షన్లకు కర్పూరం ఉపయోగిస్తారు.

ఇయ్యాల తెలంగాణ



# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"పోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

ఇయ్యాల తెలంగాణ
మంగళవారం 08-07-2025

# ఇండోసోల్ వద్దు


నెల్లూరు, జూలై 7, కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ఃజఅ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు”కరేడు” గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్టలు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పజెబుతున్నారు అంటూ వామపక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు. రామాయపట్నం సమీపంలో జగన్ ప్రభుత్వం కేటాయించిన భూముల్ని బీపీసీయెల్ రిఫైనరీ కోసం వెనక్కి తీసుకున్నారు. దానికి బదులు ‘కరేడు’ గ్రామం దగ్గర 8000 ఎకరాలపైగా భూమిని ఇండోసోల్ కంపెనీకి కేటాయించడం వివాదాస్పదమైందని అంటున్నారు వామపక్షాల నేతలు. “అప్పుడు జగన్, ఇప్పుడు కూటమి కేటాయించిన భూములు అత్యంత విలువైనవని చెబుతున్నారు రైతులు. “రెండేసి పంటలు పండించే భూమి. కాస్త లోతుగా తవ్వితే చాలు నీరు పడే సారవంతమైన భూములు. ప్రైవేటు కంపెనీకి కేటాయించడం ఏంటి. ఇదే ప్రాంతంలో ఎన్నో అప్ల్యాండ్ లేదా డ్రైల్యాండ్‌ను పరిశ్రమకు కేటాయించాలి. తమ భూముల్ని మాత్రం వదిలేయాలి” అని కరేడు గ్రామస్తుడు వెంకటేశ్వర్లు అంటున్నారు. కరేడు గ్రామానికి చెందిన భూములు వదిలేయాలని నేషనల్ హైవేని దిగ్బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారులు వచ్చి వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన అదుపు చేయగలిగారు. ప్రస్తుతానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడ రైతులు ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నారు. “ఈ భూ కేటాయింపు వల్ల అటు ఇటుగా పదివేల మందికిపైగానే ప్రభావితం అవుతారు. ముందస్తుగా 4వేల ఎకరాల సేకరణకు రాత్రికి రాత్రి నోటిఫికేషన్ ఇచ్చారు” అని ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ భూ సేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళన ప్రభావం కందుకూరు నియోజకవర్గంతోపాటు కొండేపి,కావలి లాంటి కీలక నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉందని ఎనలిస్టలు అంటున్నారు. అప్పట్లో భూకేటాయింపులు చేసిన వైసిపిగానీ, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్న కూటమిగాని ఈ వివాదంపై నోరుమెదకపోవడం ఏంటని వైఎస్ షర్మిల, రామచంద్ర యాదవ్ లాంటి రాజకీయవేత్తలు విమర్శలు చేస్తున్నారు.

# రేషన్ పంపిణీలో కొత్త టెక్నాలజీ

విశాఖపట్టణం, జూలై 7,ఒకప్పుడు రేషన్ ఎలా తీసుకునే వాళ్లం, రేషన్ షాప్‌కు వెళ్లి మన దగ్గర ఉన్నరేషన్ కార్డుతో మ్యాన్‌వల్‌గా రాయించుకొని రేషన్ తీసుకునేవాళ్లాం. ఆ తర్వాత అందుబాటులోకి వచ్చిన ఈ పాస్ యంత్రాల ద్వారా ఫింగర్ ప్రింట్ లేదా, ఐరిస్ స్కాన్ ద్వారా ఇప్పుడు రేషన్ తీసుకుంటున్నాం. అయితే ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గమనించిన ప్రభుత్వం రేషన్ సేకరణ విధానాన్ని మరింత సులబతరం చేసేందుకు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే ఫేస్ అథంటికేషన్?. దీని ద్వారా మనం ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఒక్క ఫోటో దిగితే చాలు రేషన్ పొందవచ్చు. ప్రస్తుతం ఈ కొత్త టెక్నాలజీని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం విజయవంతంగా అమలు చేస్తోంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయడానికి రాష్ట్రంలోని డిజిటల్ టెక్నాలజీ, గవర్నెన్స్ విభాగాన్ని ఈ నెల 1 తేదీ నుంచి ఆధార్ ఆధారిత ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను ప్రారంభించింది. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా రేషన్ దుకాణాల్లో వినియోగదారుల ఫేస్‌ను స్కాన్ చేసి వారికి రేషన్ సరుకులను అధికారులు అందజుస్తున్నారు. ఈ ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తున్న దేశంలో మొదటి రాష్ట్రంగా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్? నిలిచింది. అయితే హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇప్పటి వరకు అన్ని రాష్ట్రాల్లో లాగా ఈ పాస్ యంత్రం ద్వారానే రేషన్ పంపిణీ ప్రక్రియ కొనసాగేది. కానీ ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు గంటల తరబడి రేషన్ షాప్‌ల వద్దే వేచి చూసే పరిస్థితి వచ్చింది. దీంతో పౌరసరఫరాల శాఖకు ప్రజలు నుంచి ఫిర్యాదులు రావడం పెరిగాయి. ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈ సమస్యపై దృష్టిపెట్టిన ప్రభుత్వం.. వాటిని అదిగమించేందుకు ఈ ఫేస్ అథంటికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కొత్త టెక్నాలజీని మొదటగా బిలాస్‌పూర్‌లో ప్రభుత్వం ట్రయల్‌రన్ నిర్వహించింది. అది సక్సెస్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల జిల్లా ఫుడ్ కంట్రోలర్లకు ఈ కొత్త టెక్నాలజీని అములు చేయాలని ఆదేశాలను జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక రేషన్ దుకాణాలలో ఈ టెక్నాలజీని వినియోగించే రేషన్ డీలర్స్ ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్నారుఈ ఫేస్ అథంటికేషన్ కూడా సేమ్ మన బయోమెట్రిక్ లానే పనిచేస్తుంది. ఈ పాస్ యంత్రంలో మన ఫింగర్ ప్రింట్ నమోదు చేసిన వెంటనే ఎలాగైతే మన వివరాలు వస్తాయో.. ఈ ఫేస్ అథంటికేషన్‌లో కూడా.. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా మన ముఖాన్ని స్కాన్ చేసిన వెంటనే, ఈ పాప్ యంత్రంలో వినియోగదారుల రేషన్ కార్డులో నమోదు అయి ఉన్న కుటుంబసభ్యులందరి పూర్తి వివరాలు వస్తాయి. అందులో మన పేరుపై క్లిక్ చేసి రేషన్‌ను మనం పొందవచ్చు. అయితే ఇందుకు రేషన్‌కార్డుకు కచ్చితంగా మన ఆధార్ లింక్ చేసి ఉండాలి. ఈ కొత్త టెక్నాలజీపై ప్రిన్సిపల్ అడ్వైజర్ గోకుల్ బుటెల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈపాస్ యంత్రం ద్వారా బయోమెట్రిక్ మ్యాచింగ్ వైఫల్య సమస్యలు ఎదుర్కొన్నామని.. వాటిని అదిగమించేందుకే ఈ ఫేస్ అథంటిఫికేషన్ వ్యవస్థను తీసుకొచ్చినట్టు తెలిపారు. రేషన్ డీలర్ స్మార్ట్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసిన కెమెరాతో ముఖాన్ని స్కాన్ చేసి లబ్ధిదారుడిని గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఇందుకు కోసం సురక్షితమైన మొబైల్ అప్లికేషన్‌ను వినియోగిస్తున్నామని.. ఇది నెట్‌వర్క్ కనెక్టివిటీ లేదా బయోమెట్రిక్ హార్డ్‌వేర్‌పై ఆధారపడదని ఆయన తెలిపారు.



# పవన్ మీద తొలుగుతున్న భ్రమలు




ఏలూరు, జూలై 7, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంకా 2024 ఎన్నికల తరహాలోనే ఆలోచిస్తున్నారు. వైసీపీ పై విమర్శలు చేయడం మాని తమ ప్రభుత్వం ఏం చేయనుందో చెబితే బాగుంటుంది. మళ్లీ వైసీపీని అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన ఈసారి సాధ్యం కాకపోవచ్చు. 2024 ఎన్నికలకు,2029 ఎన్నికలకు చాలా తేడా ఉంటుంది. అప్పుడంటే పవన్ కల్యాణ్ ను అధికారంలో అప్పటి వరకూ ఎవరూ చూడలేదు. పవన్ కల్యాణ్ కు అధికారం ఇస్తే తమకు మంచిజరుగుతుందని భావించారు. అంతేకాదు కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి జనసేనానికి ఉందని నమ్మి ప్రజలు ఓటేశారు కానీ ఏడాదికే విషయం అర్థమయిపోయిందని జనసేన పార్టీ నేతలే అంటున్నారు. తాము మొన్నటి ఎన్నికల్లో పార్టీకోసం కష్టపడి జెండాను మోసి త్యాగాలు చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోకపోయినా అడిగే నాధుడే లేని వాపోతున్నారు. అనేక మంది జనసేన నాయకుల్లో ఇదే అభిప్రాయం ఉంది. ప్రశ్నించే తత్వాన్ని పవన్ కోల్పోయారని, కేవలం రాజీ పడుతూ తన పదవి కోసమే ఉన్నారన్న కామెంట్స్ ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. తాము గత ఎన్నికల్లో ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయినా తమను ఆదుకునే వారు కూడా లేరని అంటున్నారు. కోవూరు నియోజకవర్గం జనసేన నేత ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రస్తావించాలి. తాము అడుక్కుతింటున్నాపట్టించుకోరా? అని పవన్ కల్యాణ్ ను ప్రశ్నించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది లీడర్లలోనూ... ఇది కేవలం జనసేన నేతలు మాత్రమే కాదు. క్యాడర్ లోనూ, కాపు సామాజికవర్గంలోనూ ఇదే అభిప్రాయం ఉంది. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత తమను పూర్తిగా పక్కన పెట్టేశారని బహిరంగంగానే చెబుతున్నారు. నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు తమను పట్టించుకోవడం లేదని గోడు వెళ్లబోసుకుంటున్నా పట్టించుకునే వారు లేరని వారు ఆవేదన చెందుతున్నారు. కేవలం తన మంత్రిత్వ శాఖ విషయంపై చూసుకుంటూ పార్టీని పూర్తిగా వదిలేస్తే వచ్చే ఎన్నికల్లో జెండాను పట్టుకుని ఎవరు తిరుగుతారని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలు జరిగి ఏడాది కాకముందే జనసేన క్యాడర్ లోనూ, నేతల్లోనూ, కాపు సామాజికవర్గంలోనూ పవన్ పై ఉన్న భ్రమలు తొలగిపోయాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. ఇక జనంలో కూడా పవన్ కల్యాణ్ ఈ ఏడాది కాలంలోనే పలుచన అయ్యారని చెప్పక తప్పదు. ఎన్నికల ప్రచార సభల్లో ఊగిపోయిన పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే తలూపడం మినహా మరేమీ చేయలేకపోతున్నారన్న బలమైన అభిప్రాయం ప్రజల్లో ఉందన్నది అనేక సర్వేల్లో వెల్లడవుతున్న వాస్తవాలు. ప్రభుత్వంలో ఉంటూ అధికార పక్షాన్ని నిలదీయమని చెప్పడం లేదు కానీ కనీసం ముఖ్యమైన సమస్యల విషయంలో చంద్రబాబు నాయుడు వద్ద ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయకుండా వైసీపీని మళ్లీ అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన సరిపోదని సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముందుగా తమ పాలనపై సమీక్ష చేసుకుని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో భాగస్వామి కావాలని కోరుతున్నారు

# 25 ఏళ్ల తర్వాత తీరనున్న కల

కాకినాడ, జూలై 7, కోనసీమ వాసులకు గుడ్ న్యూస్. అప్పుడెప్పుడో 2000లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. కోర్టు కేసులు ఇతర సమస్యలతో మూలనపడిన రైల్వే ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా సాగుతందని ప్రజలు భావిస్తున్నారు. కోనసీమ రైల్వేలైన్ నిర్మాణానికి 2000లో శంకుస్థాపన చేశారు. కాకినాడ నుంచి కోటిపల్లి, అమలాపురం, రాజోలు, సిద్ధాంతం మీదుగా నర్సాపురం వరకు ఈ కోస్తా రైల్వే లైన్ నిర్మించాలని అప్పట్లో ప్రభుత్వం భావించింది. తొలి అలైన్‌మెంట్ 2001లో వచ్చింది. కాకినాడ నుంచి కోటిపల్లి వరకు పనులు కూడా మొదలయ్యాయి. వివిధ కారణాలతో అక్కడి నుంచి ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ కావడంతో ప్రక్రియ ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వేలైన్ భూసేకరణ, రీ అలైన్‌మెంట్ సర్వేల విషయంలో చాలా మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో తక్కువ పరిహారం ఇచ్చారని మరింత కావాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. పరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని పాతికేళ్లుగా పోరాడుతున్నారు. దీంతో పనులపై ఇన్ని రోజులు కోర్టులు స్టే విధించాయి. ఇన్ని రోజులు విచారణ తర్వాత కోర్టులు ఆ స్టేలను ఎత్తివేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీంతో పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పోయింది. 102.507 కిలోమీటర్ల పొడవుతో రైల్వేలైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇందులో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు అంటే దాదాపు 45కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా యాభై కిలోమీటర్లకు పైగా లైన్ నిర్మించాల్సి ఉంది. కోటిపల్లి నుంచి నర్సాపురం ఉన్న భూసేకరణ సమస్యతో పనులకు ఆటంకం ఏర్పడింది. కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయింది. అక్కడి నుంచి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణే ఈ ప్రాజెక్టుకు అడ్డంకిగా మారింది. ఏదోలా చేసి పనులు పూర్తి చేయాలని 2016 నుంచి జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కాలేదు. పదేళ్లుగా గోదావరి మూడు నదీపాయలపై పిల్లర్ల పనులు పూర్తి చేశారు. మిగతా పనులకు టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. కానీ పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ కోసం కావాల్సిన భూసేకరణకు చర్యలు చేపట్టింది. 2024 ఫిబ్రవరిలో 50 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. అమలాపురం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలలో భూసర్వే కూడా చేపట్టారు. కానీ పనుల్లో పురోగతి కనిపించలేదు. కోర్టు కేసులతోపాటు అలైన్‌మెంట్‌లో వచ్చిన సమస్యలు కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పవచ్చు. 216 బైపాస్ నిర్మాణం కారణంగా రైల్వే ట్రాక్‌కు ఆనుకొని రోడ్డు వెళ్తోంది. దీని వల్ల రైల్వేట్రాక్ నిర్మాణం సరికాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. రోడ్డు దిగిన వెంటనే ట్రాక్ దాటాల్సి ఉందని ఇది భవిష్యత్‌లో ప్రమాదాలకు కారణమవుతుందని కూడా తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అంచనా వేశారు. ఈ సమస్యలు గుర్తించి అలైన్మెంట్ మార్చారు. బైపాస్ స్టార్ట్ కాక మందే రైల్వేలైన్ వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని ప్రకారం భట్నవిల్లి, కామనగరువు, చిందాడగరువు, రోళ్లపాలెం, ఇమ్మిడివరప్పాడు, పేరూరుపేట మీదుగా బోడసకుర్రు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్లాన్ ప్రకారం రెండు చోట్ల మాత్రమే 216 జాతీయ రహదారి మీదుగా రైల్వేలైన్ వెళ్తుంది. ఇప్పుడు కొత్త అలైన్మెంట్‌కు ఆమోదం, కోర్టు కేసులో ఎత్తివేయడంతో అధికారులు పనులు వేగం పెంచారు. భూసేకరణ ప్రక్రియ వేగం పెంచారు. ఈ సేకరణ పూర్తి అయితే పెండింగ్ పనులు పూర్తి కావడానికి ఎంతో సమయం పట్టదని అధికారులు అంటున్నారు.

# కొబ్బరి రైతులకు పండుగ...

అమలాపురం, జూలై 7, ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి రైతులకు ఇది నిజంగా పండుగ సమయం! చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొబ్బరికి రికార్డు స్థాయి ధర లభించింది. వెయ్యి కొబ్బరి కాయల ధర ఏకంగా రూ.22 వేలు పలకడంతో రైతులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో దిగుబడి తగ్గడంతో ఆంధ్రా కొబ్బరికి డిమాండ్ పెరిగింది. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ధరలు రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం ఇస్తున్నాయి. పండించిన పంటకు మద్దతు ధర లభిస్తే.. అన్నదాతల కళ్లలో ఆనందం నిలుస్తుంది. వారు అన్ని రోజుల పడ్డ కష్టాన్ని మర్చిపోతారు. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి రైతుల పరిస్థితి కూడా ఇలానే ఉంది. చరిత్రలోనే తొలిసారి రికార్డు స్థాయిలో ధర పలికింది. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక జాతీయ మార్కెట్‌లో ఆంధ్రా కొబ్బరి రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తుంది. కొబ్బరి చరిత్రలో తొలిసారి వెయ్యి కొబ్బరి కాయల ధర ఏకంగా 22 వేల రూపాయలు పలికింది. ఆవివరాలు..ఈఏడాది ఆంధ్రా మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో అనగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళలలో కొబ్బరి కాయల దిగుబడి భారీగి తగ్గిపోయింది. ఇది కాస్త ఆంధ్రా కొబ్బరి రైతులకు కలిసి వచ్చింది. పంట దిగుబడి సరిగా లేకపోవడం చేత... కొబ్బరి చరిత్రలో తొలిసారి అంబాజీపేట మార్కెట్‌లో వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.22 వేలు పలికింది. లంక గ్రామాల్లో అయితే వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.23 వేల వరకూ పలుకుతోందని రైతులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే కొబ్బరి సాగుతుంది. రెండు జిల్లాల్లో కలిపి సుమారు 1.8 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతుండగా.. ఒక్క కోనసీమ జిల్లాలోనే 1.10 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగు చేస్తున్నారు రైతులు. ఇక గత సంవత్సరం నుంచి



కొబ్బరి ధర రూ.10 వేలకు తగ్గడం లేదు. పచ్చికాయ, నిల్వ కాయ ధరలు ఇలానే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇక గతేడాది మే నెలలో ఒకానొక సందర్భంలో వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.12 వేల వరకూ పలికింది. ఇక ఈ ఏడాదివే చివరి వారంలో రూ.16 వేలకు చేరింది. ఈ నెల అనగా జూన్ మొదటి వారంలో వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.17,500 నుంచి రూ.18,500 వరకూ పెరిగింది. ఈ ధరలు ఇలానే పెరుగుతూ వస్తూ.. శనివారం నాడు ఏకంగా రూ.22 వేలు పలికింది. రానున్న వారం రోజుల్లో కొబ్బరి ధర మరింత పెరిగే అవకాశం ఉంది అంటున్నారు. ఇక దక్షిణాది రాష్ట్రాల్లో కొబ్బరి దిగుబడి భారీ స్థాయిలో పడిపోయింది. ఇక కేరళలో కొబ్బరి దిగుబడి మరింత పతనమైంయింది. దీంతో మార్కెట్‌లో కొబ్బరికి భారీ ఎత్తున్న డిమాండ్ ఉండటతో.. మంచి ధర పలుకుతుంది.పోయిన సంవత్సరం నుంచి రైతుల వద్ద కానీ, వ్యాపారుల వద్ద కానీ కొబ్బరి నిల్వ ఉండటం లేదు. వచ్చిన పంట వచ్చినట్లే అమ్ముడవుతుంది. ఇక ప్రస్తుతం కొబ్బరి ధరలు ఆశాజనకంగా ఉండటంతో వారం రోజుల వ్యవధిలోనే ఎగుమతి అవుతోంది. ధరల పెరుగుదలకు ఇది కూడా ఓ కారణం అంటున్నారు. ఇక ఏపీ నుంచి హర్యానా, బిహార్, యూపీ, గుజరాత్, మహారాష్ట్రలకు పచ్చికాయ అధికంగా ఎగుమతి అవుతోంది. పెరిగిన ధర కొబ్బరి రైతుల్లో సంతోషం నింపింది.

## మూడు జిల్లాల్లో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం...

కర్నూలు, జూలై 7, ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీలో ఆధిపత్య పోరు నడుస్తుంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పార్టీ అధినేతగా పార్టీని 2029 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తేవాలని భావిస్తుంటే నేతలు మాత్రం విభేదాలతో వెనక్కు లాగుతున్నట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు గ్రూపులతో కొట్లాడుకు కుంటున్నారు. బాహాబాహీకి దిగుతున్నారు. ఇది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమయితే దానిని సర్దుబాటు చేయవచ్చు. కానీ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ మాటలను కూడా బేఖాతరు చేస్తూ కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరు పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. ఇలాగే కొనసాగితే 2029 ఎన్నికల్లో గెలుపు సంగతి పక్కన పెడితే ఎన్నిసీట్లు వస్తాయన్నది కష్టమేనని టీడీపీ సోషల్ మీడియాలోనే కామెంట్స్ వినపడుతున్నాయి. నంద్యాల జిల్లాలో డిష్యూం.. డిష్యూం... నంద్యాల జిల్లాలో పరిస్థితి తీసుకుంటే అక్కడ పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరికి, ఎమ్మెల్యేలకు పొసగడం లేదు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి సమాచారం లేకుండా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఆ నియోజకవర్గానికి రావడంతో బుడ్డా అనుచరులను ఆమెను అడ్డుకున్నారు. మరొక వైపు ఏరాసు ప్రతాప్ రెడ్డి ఇంటిపై కూడా దాడికి దిగారు. తాము సమాచారం ఇచ్చినా బుడ్డా రాజశేఖర్ రెడ్డి కార్యక్రమానికి హాజరు కాలేదని బైరెడ్డి అనుచరులు చెబుతున్నప్పటికీ ఈ గ్యాప్ మరింత పెరిగేదిగానే ఉంది. కేవలం బుడ్డాతో మాత్రమే కాదు.. బైరెడ్డి శబరికి మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సఖ్యత లేదని తెలుసుకున్న అధినాయకత్వం ఆమెను అమరావతికి పిలిపించింది. మహానాడును కడప జిల్లాలో పెట్టి పదికి పది పదిస్థానాలను కైవసం చేసుకోవాలని చంద్రబాబు పిలుపు నిస్తే పులివెందుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ ఇన్ ఛార్జి బీటెక్ రవి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇద్దరి మధ్య అధికారులు, కార్యకర్తలు నలిగిపోతున్నారు. మరొక వైపు కడప నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డికి, పట్టణ పార్టీ అధ్యక్షుడికి మధ్య విభేదాలు తలెత్తాయి. ఇక ప్రొద్దుటూరులోనూ అంతే. కమలాపురం నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి. ఇక అనంతపురం పట్టణ నియోజకవర్గంలో టీడీపీ ద్వితీయ శ్రేణి నేతను హత్యకు ప్లాన్ ఎమ్మెల్యే అనుచరులు ప్లాన్ చేశారన్న ఆరోపణలతో కొంత పార్టీ ఇబ్బంది పడింది. ఇక కల్యాణదుర్గం నియోజకవర్గంలో స్టాంపుల కుంభకోణంలో అమిలినేని సురేంద్ర బాబుపై ఆరోపణలు రావడం వెనక టీడీపీ నేత ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు ఉన్నం మారుతి ఉన్నారన్న విషయం తేలింది. చిత్తూరు జిల్లాలోనూ ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. చిత్తూరు జిల్లాలో కూడా అనేక నియోజకవర్గాల్లో నేతలకు, ద్వితీయ శ్రేణి నేతలకు మధ్య పొసగడం లేదు. గ్యాప్ ఎంతగా పెరిగిందంటే గత నాలుగు రోజులుగా జరుగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో ఎవరూ పాల్గొనకపోవడం దీనికి అద్దం పడుతుందని అంటున్నారు.




# బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో భారీ ఓటమి.. లార్డ్స్ టెస్ట్ కోసం డేంజరెస్ బౌలర్‌ను దించుతున్న ఇంగ్లండ్..!

బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఇంగ్లండ్ ఘోర పరాజయం పాలైంది. 336 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. ఈ నెల 10 నుంచి మూడో టెస్ట్ జరుగనున్నది. తొలి టెస్ట్‌లో గెలిచిన ఇంగ్లండ్ జట్టు.. రెండోటెస్టులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఘోర పరాజయంతో లార్డ్స్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఆతిథ్య జట్టు కీలక మార్పులు చేసింది. రెండో టెస్టులో బౌలర్లు పెద్దగా రాణించకపోవడంతో టీమ్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నది. బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ త్రయం అద్భుతం చేయలేకపోయింది. ఈ క్రమంలో ప్లేయింగ్-11లో పేసర్ గస్ అట్కిన్సన్‌ను మూడో టెస్టుకు ఎంపిక చేసింది.ఇంగ్లండ్ జట్టు జోఫ్రా ఆర్చర్‌తో పాటు జామీ ఓవర్టన్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉన్నది. ఓవర్టన్, అట్కిన్సన్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ చేసే సత్తా ఉన్నది. దాంతో జట్టు ప్రయోజనకరంగా ఉండనున్నది. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు ఉపకరిస్తుంది. ఈ క్రమంలో షోయబ్ బషీర్ స్థానంలో అదనంగా ఫాస్ట్ బౌలర్‌ను ఆడించాలని భావించే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో క్రిస్ వోక్స్ లేదంటే కార్సేకు అవకాశం ఇవ్వొచ్చు. అదే సమయంలో ఓ బ్యాట్స్‌మన్‌కి విశ్రాంతి ఇస్తే.. జాకబ్ బెథెల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.బెథెల్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. రెండోటెస్టులో ఐదురోజు వర్షం కారణంగా ఆట ఆలస్యంగా మొదలైంది. ఆ తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో భారత్ ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. బర్మింగ్‌హామ్ టెస్టులో ఆకాశ్ 186 పరుగులు ఇచ్చి పది వికెట్ల కూల్చాడు. స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్ దీప్ అద్భుత బౌలింగ్‌తో టీమిండియాకు విజయాన్ని అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌లో 88 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయగా.. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులు ఇచ్చి ఆరు వికెట్ల తీశాడు. 608 పరుగుల అసాధ్యమైన లక్ష్య చేధనలో ఆతిథ్య జట్టు 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది.




# సునీల్ గవాస్కర్ రికార్డును బద్దలు కొట్టిన ప్రిన్స్..!

## విదేశాల్లో టెస్ట్ గెలిచిన అతిపిన్న కెప్టెన్‌గా శుభ్‌మన్ ఘనత..!

ఇంగ్లండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్సీతో అద్భుతంగా రాణించాడు. గిల్ నాయకత్వంలోని టీమిండియా ఇంగ్లండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించింది. ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ, సెంచరీతో చెలరేగాడు. దాంతో ఏ ఆతిథ్య జట్టు సాధించలేని భారీ లక్ష్యం ఇంగ్లండ్ ముందుంచడంలో భారత్ విజయవంతమైంది.బర్మింగ్‌హామ్‌లో జరిగిన టెస్టులో టీమిండియా మొదట బ్యాటింగ్ చేసి తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. ఆ తర్వాత ఇంగ్లండ్‌ను 407 పరుగులకు ఆలౌట్ చేయగా.. టీమిండియాకు 180 పరుగుల ఆధిక్యం లభించింది. శుభ్‌మన్ గిల్ సెంచరీ సహాయంతో టీమిండియా రెండవ ఇన్నింగ్స్‌ను 6 వికెట్లకు 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. దాంతో 607 పరుగుల ఆధిక్యాన్ని సాధించి.. ఇంగ్లండ్‌కు 608 పరుగల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకు ఆలౌట్ అయ్యింది. బర్మింగ్‌హామ్ మ్యాచ్‌లో విజయం భారత్‌కు చారిత్రాత్మక విజయం. ఎందుకంటే టీమిండియా గతంలో ఎప్పుడూ ఇక్కడ టెస్టు మ్యాచ్ గెలువలేకపోయింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో గెలుపొంది ఎడ్జ్‌బాస్టన్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది.25 సంవత్సరాల 301 రోజుల వయసులో విదేశాల్లో టెస్ట్ మ్యాచ్ గెలిచిన అతి పిన్న వయస్కుడైన భారత కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఈ విషయంలో 26 సంవత్సరాల 202 రోజుల వయసులో కెప్టెన్‌గా విదేశాల్లో టెస్ట్ మ్యాచ్ గెలిచిన సునీల్ గవాస్కర్‌ను అధిగమించాడు. 1976లో ఆక్లాండ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో గవాస్కర్ నేతృత్వంలో టీమిండియా విజయాన్ని నమోదు చేసింది. రోహిత్ స్థానంలో గిల్ టెస్ట్ కెప్టెన్‌గా నియామకమైన విషయం తెలిసిందే. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌కు ఓటమి ఎదురైంది. హెడ్‌కోచ్, శుభ్‌మన్ గిల్ విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. శుభ్‌మన్ గిల్ పట్టు వదలకుండా ఇంగ్లండ్ కంచుకోటగా చెప్పుకునే ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలోనే ఆతిథ్య జట్టును భారీ తేడాతో ఓడించి టీమిండియా బలంగా పునరాగమనం చేసింది. గిల్ నాయకత్వంలో భారత్ తొలిసారి టెస్ట్ గెలిచింది. బర్మింగ్‌హామ్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించిన తొలి ఆసియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఘనత సాధించాడు.భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన ఈ టెస్ట్ మ్యాచ్‌లో బ్యాట్స్‌మన్ మంచి ప్రదర్శన ఇచ్చారు. రెండుజట్లు కలిసి నాలుగు ఇన్నింగ్స్‌లో కలిపి మొత్తం 1628 పరుగులు చేశారు. ఇది ఇంగ్లండ్‌లో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు కావడం రెండోసారికావడం విశేషం. ఇంతకు ముందు లీడ్స్‌లో 1948లో ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో అత్యధిక పరుగులు నమోదయ్యాయి. ఆ మ్యాచ్‌లో మొత్తం 1650 పరుగులు చేశారు. అదే సమయంలో భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన బర్మింగ్‌హామ్ టెస్టులో మొత్తం 220 బౌండరీలో నమోదయ్యాయి. ఇది ఇంగ్లండ్‌లో జరిగిన ఒక టెస్టులో ఇన్ని బౌండరీలు నమోదవడం ఇది రెండోసారి. 2022లో నాటింగ్‌హామ్‌లో జరిగిన మ్యాచ్‌లో 249 బౌండరీలు నమోదయ్యాయి. ఇంగ్లండ్-న్యూజిలాండ్ పేరిట ఈ రికార్డు ఉన్నది.




# అతని వల్లే ఈ ఘోర పరాజయం: బెన్ స్టోక్స్

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అసాధారణ బ్యాటింగ్‌తోనే రెండో టెస్ట్‌లో ఓటమిపాలయ్యామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో అతను సుదీర్ఘ బ్యాటింగ్ చేయడంతో తమ బౌలర్లు, ఫీల్డర్లు అలసిపోయారని, ఎంత పుంజుకునే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదని చెప్పాడు. ఐదు టెస్టుల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 608 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకే ఆలౌటైంది. ఆకాశ్ దీప్(6/99) సంచల బౌలింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో డబుల్ సెంచరీ, సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్(269, 161)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడాన్ని సమర్థించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని తెలిపాడు. ముఖ్యంగా రెండు తప్పిదాలు తమ విజయవకాశాలను దెబ్బతీసాయని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌లో రెండు క్షణాలు కీలకంగా మారాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను 200/5 కట్టడి చేసినప్పుడు మేం చాలా సంతోషించాం. కానీ వారిని త్వరగా ఆలౌట్ చేయలేకపోయాం. మా బ్యాటింగ్ సమయంలో 80 పరుగులే 5 వికెట్లు కోల్పోయాం. అక్కడి నుంచి తిరిగి పుంజుకోవడం చాలా కష్టం. ఈ రెండు తప్పిదాలే మా విజయవకాశాలను దెబ్బతీసాయి.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కష్టమైన నిర్ణయమే. కానీ నేను ముందుగా చెప్పినట్లు ప్రత్యర్థిని 200/5 కట్టడి చేశాం. అప్పుడు అందరూ సంతోషించారు. కానీ ఆట జరుగుతున్నా కొద్దీ పరిస్థితులు మా కంటే భారత్‌కే ఎక్కువ అనుకూలించాయి. ఈ మ్యాచ్‌లో మా కంటే భారత పేసర్లు మెరుగైన ప్రదర్శన చేయడంపై ఎలాంటి ఆందోళన లేదు. మేం కూడా ప్రతిదీ ప్రయత్నించాం. ప్రణాళికలను మార్చాం. జట్టు విజయం కోసం చేయగలిగినదంతా చేశాం. కానీ ప్రత్యర్థి ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు తిరిగి మూమెంటమ్ అందుకోవడం చాలా కష్టం. అది వరల్డ్ బెస్ట్ టీమ్ అయిన భారత్‌పై మరీ కష్టం.శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. అసాధారణ బ్యాటింగ్‌తో మా పతనాన్ని శాసించాడు. సుదీర్ఘమైన మ్యాచ్‌లో ఆఖరి రోజు బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. మా ఆటగాళ్లంతా పూర్తిగా అలసిపోయారు. అయితే ఇది మళ్లీ మళ్లీ ఎదుర్కొనే పరిస్థితి. ఇందుకు అలవాటు పడాలి. జెమీ స్మిత్ జట్టులోకి వచ్చినప్పటి నుంచి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్ కీపర్‌గా గుర్తింపు పొందకున్నా.. బ్యాట్‌తో అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. సహజమైన ఆటతో చెలరేగుతున్నాడు. హ్యారీ బ్రూక్ ఆడిన విధానం అద్భుతం. అతని ప్రదర్శన మా విజయానికి సరిపోకపోయినా గొప్పది. ఈ ఓటమి గురించి చర్చిస్తాం. ఈ వారం మాకు కఠినంగా గడిచింది. . లార్డ్స్‌లో ఎలా పుంజుకుంటామో చూడాలి.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.



# కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ.. కొద్దిలో లారా రికార్డు మిస్..!






సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డుల హోరును మరవకముందే మరో క్రికెటర్ చరిత్ర సృష్టించాడు. కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు వియాన్ మల్డర్ జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో మల్డర్ విధ్వంసక బ్యాటింగ్‌తో దడ పుట్టించాడు. దాంతో, సఫారీల తరఫున టెస్టుల్లో అత్యధిక స్కోర్ బాదిన ఆటగాడిగా నిలిచాడు. 367 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే బ్రియాన్ లారా పేరిట ఉన్న రికార్డు కనుమరుగయ్యేది.బులవయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేసిన మల్డర్.. శతకంతో సంతృప్తి చెందలేదు. ద్విశతకం తర్వాత మరింత రెచ్చిపోయిన సఫారీ సారథి వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా రికార్డుకు చేరువయ్యాడు. అతడి జోరు చూస్తే 11 ఏళ్ల క్రితం ఇంగ్లండ్‌పై లారా 400లతో నెలకొల్పిన స్కోర్ బద్ధలవ్వడం ఖాయం అనిపించింది. క్రికెట్ పండితులు సైతం మల్డర్ అత్యధిక స్కోర్‌తో కొత్త చరిత్ర లిఖిస్తాడని అనుకున్నారు.

కానీ, అతడు మాత్రం అనూహ్యంగా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు. లేదంటే.. కరీబియన్ లెజెండ్ రికార్డు కనుమరుగయ్యేది. క్రీజులో పాతుకుపోయి జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపించిన మల్డర్ 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సర్లతో 367 పరుగులు సాధించాడు.

టెస్టుల్లో అత్యధిక స్కోర్

బ్రియాన్ లారా (వెస్టిండీస్) ? 400 నాటౌట్, 2004లో ఇంగ్లండ్‌పై.

మాథ్యూ హెడెన్(ఆస్ట్రేలియా) ? 380 పరుగులు, 2003లో జింబాబ్వేపై.

బ్రియాన్ లారా (వెస్టిండీస్) ? 375 పరుగులు, 1994లో ఇంగ్లండ్‌పై.

మహేళ జయవర్ధనే(శ్రీలంక) ? 374 పరుగులు, 2008లో దక్షిణాఫ్రికాపై.

వియాన్ మల్డర్ (దక్షిణాఫ్రికా) ? 367 నాటౌట్, 2025లో జింబాబ్వేపై.

# ఐసీసీ కొత్త సీఈవోగా సంజోగ్ గుప్తా నియామకం




దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి కొత్త సీఈవోగా మీడియా మొఘల్ సంజోగ్ గుప్తా ను నియమించారు. చాలా సుదీర్ఘమైన రీతిలో రిక్రూట్మెంట్ ప్రక్రియ జరిగింది. మార్చిలో కొత్త సీఈవో రిక్రూట్మెంట్ ప్రాసెస్ మొదలైంది. జియోస్టార్‌లో స్పోర్ట్స్ అండ్ లైవ్ ఎక్స్‌పీరియన్సెస్ సీఈవోగా చేశారాయన. ఐసీసీ సీఈవోగా తక్షణమే గుప్తా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఐసీసీ చైర్మెన్‌గా జేషా కొనసాగుతున్న విషయం తెలిసిందే.సీఈవో పోస్టు కోసం సుమారు 25 దేశాల నుంచి 2500 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దాంట్లో 12 మంది అభ్యర్థులను షార్ట్ లిస్టు చేశారు. క్రీడా పరిపాలనా సంఘాలు, సీనియర్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా ఐసీసీ సీఈవో పోస్టు కోసం పోటీపడ్డారు. అయితే నామినేషన్స్ కమిటీకి ప్రతిపాదిత పేర్లను ఫార్వర్డ్ చేశారు. ఆ కమిటీ గుప్తాను కొత్త సీఈవోగా ఎన్నుకున్నది. ఐసీసీ కమిటీలో డిప్యూటీ చైర్మెన్ ఇమ్రాన్ ఖవాజా, ఈసీబీ చైర్మెన్ రిచర్డ్ థాంప్సన్, ఎస్ఎల్‌సీ ప్రెసిడెంట్ షమ్మి సిల్వా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఉన్నారు.కమిటీ ప్రతిపాదించిన పేరును చైర్మెన్ జేషా అప్రూవ్ చేశారు. ఆ తర్వాత ఐసీసీ బోర్డుకు చేరవేశారు. సీఈవోగా నియమితుడైన తర్వాత సంజోగ్ గుప్తా ప్రకటన రిలీజ్ చేశారు. క్రికెట్ అభివృద్ధికి సహకరించనున్నట్లు చెప్పారు. ఐసీసీ బోర్డు సభ్యులతో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుగా గుప్తా తన కెరీర్‌ను మొదలుపెట్టాడు. 2010లో అతను స్టార్ ఇండియాలో చేరాడు. కాంటెంట్, ప్రోగ్రామింగ్, స్ట్రాటజీ అంశాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. డిస్నీ, స్టార్ ఇండియా స్పోర్ట్స్ చీఫ్‌గా ఉన్నారు. జియోస్టార్ స్పోర్ట్స్ సీఈవోగా నవంబర్ 2024లో నియమితుడయ్యారు.

# నా ఫేవరేట్ జర్నలిస్ట్ ఎక్కడ? శుభ్‌మన్ గిల్ ఎకసెక్కాలు!

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో కాకుండా తన హాస్య చతురతతో ఆకట్టుకున్నాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్ ఎట్టకేలకు విజయాన్నందుకుంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఆదివారం ముగిసిన రెండో టెస్ట్‌లో భారత్ 336 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఎడ్జ్‌బాస్టన్ మైదానం వేదికగా భారత్‌కు ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్(269, 161) సంచలన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొన్న గిల్.. నా ఫేవరేట్ జర్నలిస్ట్ ఎక్కడా? అంటూ ఓ రిపోర్టర్‌ను ఆడుకున్నాడు. తన ఎకసెక్కాలతో నవ్వులు పూయించాడు.ఈ మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో ఓ ఇంగ్లీష్ జర్నలిస్ట్.. ఎడ్జ్‌బాస్టన్ మైదానం వేదికగా భారత్‌కు చెత్త రికార్డ్ ఉందని, ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. బుమ్రా లేకుండా ఈ మ్యాచ్ ఆడటంతో టీమిండియా గెలుపుపై సందేహాలు వ్యక్తం చేశాడు. విజయం తర్వాత పోస్ట్-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో శుభమ్ గిల్.. ఆ జర్నలిస్ ఎక్కడా? అంటూ ప్రశ్నించాడు. అతను కనిపించకపోవడంతో నవ్వుతూ.. 'నా ఫేవరేట్ జర్నలిస్ట్ కనిపించడం లేదు? ఎక్కడ ఉన్నాడు అతను? ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ రికార్డు గురించి అడిగిన సదరు వ్యక్తిని చూడాలని ఉంది' అని అన్నాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి.






# సినిమా



# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్టాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.






# నటనను వదిలేశానంటూ రూమర్లు

## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్


లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటివల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.




# నెగెటివ్ ప్రచారానికి చెక్

## మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు

నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు.



# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

## నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.




Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. "RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com